




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 171 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 13 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 171 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 13 SATURDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## ప్రైవేటీకరణ కాదు.. రిపేర్.. మోదీ 3.0 వైఖరి ఇదేనా..?



న్యూఢిల్లీ : నష్టాల్లో ప్రభుత్వరంగ సంస్థలను నడపడం.. వ్యాపారం చేయడం ప్రభుత్వ విధానం కాదు అంటూ ప్రైవేటీకరణ విషయంలో కుండబద్దలు కొట్టిన మోదీ సర్కారు.ఇప్పుడు తన వైఖరి మార్చుకున్నట్లు కనిపిస్తోంది. గత పదేళ్లలో ప్రైవేటీకరణ విషయంలో దూకుడుగానే ముందుకెళ్లిన సర్కారు.. ఇప్పుడు ప్రభుత్వరంగ సంస్థలకు మరమ్మతు చేయాలన్న యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది.ప్రభుత్వ రంగానికి చెందిన 200 సంస్థలను లాభాల్లోకి తీసుకురావాలనేది మోదీ 3.0 ఆలోచనగా ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వాటిని లాభాల్లోకి తీసుకు రావడం ప్రభుత్వం ఉద్దేశంగా ఉందని పేర్కొన్నాయి. ఈ ప్రణాళికలో భాగంగా నిరుపయోగంగా ఉన్న ఆస్తులను, ఇతర ఆస్తులను నగదీకరించి ఆ మొత్తాన్ని ఆయా కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టి.. ఆపై కంపెనీలకు దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్దేశించనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. పనితీరు, ఉత్పత్తి మెరుగు కోసం ఐదేళ్ల లక్ష్యాన్ని నిర్దేశించనున్నట్లు పేర్కొన్నాయి. నగదీకరణకు సంబంధించి బడ్జెట్‌లో ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో పాటు సుమారు 2.30 లక్షలకు పైగా మేనేజర్లకు శిక్షణ ఇప్పించి వారిని సీనియర్ రోల్స్‌లోకి తీసుకోవాలన్న ఆలోచన కూడా చేస్తోందని విశ్వసనీయ వర్గాల సమాచారం. వాస్తవానికి ప్రభుత్వ ప్రైవేటీకరణ జాబితాలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ కూడా ఒకటి. తాజాగా కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరీ దీనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. కంపెనీ ప్రస్తుతం భారీ లాభాల్లో కొనసాగుతోందని, కాబట్టి ప్రస్తుతానికి ప్రైవేటీకరణ ప్రస్తావన ఏదీ లేదని స్పష్టం చేశారు. మరోవైపు తక్కువ ధరకే ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారన్న అపవాదు కూడా మోదీ సర్కారుపై నాటుకుపోయింది. పైగా పార్లమెంట్‌లో భాజపాకు సొంతంగా బలం తగ్గడంతో ఇతర పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో పెట్టుబడుల ఉపసంహరణపై సర్కారు తన వైఖరిని మార్చుకుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## ఏపీలో రహదారులకు మోక్షం.. తక్షణమే మరమ్మతులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (డెల్టా దర్బార్): రహదారులు భవనాల శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రోడ్ల నిర్మాణం, పరిస్థితిపై ఆరా తీశారు. జగన్ ప్రభుత్వంలో కనీసం గుంతలు కూడా పూడ్చలేదని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని, గత ప్రభుత్వ తీరుతో ఇప్పుడెవరూ ముందుకురావడం లేదని అధికారులు వివరించారు. గుంతలు పూడ్చేందుకు తక్షణం రూ.300 కోట్లు అవసరమని అధికారులు తెలిపారు. అత్యవసర పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేలా పనులు మొదలు కావాలని సీఎం సూచించారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో 4,151 కి.మీ మేర రోడ్లపై గుంతల సమస్య ఉందన్నారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కి.మీ మేర ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

**సినీ ఇండస్ట్రీ పెద్దలకు గట్టి షాక్ ఇచ్చిన చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు సినీ పరిశ్రమకు చెందిన పెద్దలకు గట్టి షాక్ ఇచ్చారు. భారతీయుడు2 సినిమాకు ఏపీలో ముగ్గురు డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు.వారిలో ఒకరు దగ్గుబాటి సురేష్ బాబు. ఈ సినిమాకు టికెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి కోరగా తిరస్కరణకు గురైంది. దీంతో సినీ పరిశ్రమకు చెందిన పెద్దలంతా ఆలోచనలో పడ్డారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేత, 100 సినిమా లను తీసిన నిర్మాత అయిన దగ్గుబాటి రామానాయుడి కుమారుడే సురేష్ అయినప్పటికీ ధరలు పెంచుకోవడానికి అనుమతివ్వలేదు.



**జైలులో ఉన్నప్పుడు మద్దతిచ్చింది ముగ్గురే:** చంద్రబాబునాయుడును అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం పలు కేసులు బనాయించి రాజమండ్రి జైలులో ఉంచింది.

## జూన్ 25.. రాజ్యాంగ హత్యా దినం: కేంద్రం ప్రకటన

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం 'గా ప్రకటించింది.ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు."1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తుచేసుకుందాం" అని అమిత్ షా రాసుకొచ్చారు.

**ఆ చీకటి రోజులను గుర్తుచేస్తుంది: మోదీ**

ఈ ప్రకటనపై ప్రధాని మోదీ స్పందించారు. "నాటి ప్రభుత్వం



రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్య దివస్ మనకు గుర్తుచేస్తుంది. దేశ చరిత్రలో కాంగ్రెస్ రాసిన చీకటి దశ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునే రోజు అది" అని ప్రధాని పేర్కొన్నారు.రాష్ట్రపతి దేశవ్యాప్త ఎమర్జెన్సీ ని విధిస్తున్నట్లు 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాశవాణి ద్వారా ప్రకటించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై షరతులతో కూడిన స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు వెలువరించిన కాసేపటికే ఇందిర ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు దూరంగా ఆమె ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆమె ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. అది సంచలనాత్మకం కావడంతోపాటు రాజకీయంగా ఇప్పటికీ తీవ్ర విమర్శలకు తావిస్తున్న విషయం తెలిసిందే.ఆమెను తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పిలుపునిచ్చారు. విపక్ష నేతలైన జేపీ, అద్వాణీ, వాజ్‌పేయీ, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికాస్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగి స్తూ.. ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిర ప్రకటించారు. ఆ ఏడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహించి, 21న అత్యయిక పరిస్థితిని ఎత్తివేశారు.

## పిఠాపురం నుంచే 'ఎస్ఎల్ఆర్ఎం' ప్రారంభిస్తాం: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి: గత ప్రభుత్వం వ్యవస్థను నిర్వీర్యం చేసిందని.. రాష్ట్రంలోని పంచాయతీల్లో ఎక్కడా డబ్బులు లేవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.తాడేపల్లిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయానికి ఆయన వచ్చారు. తొలిసారి కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ సీఎంకు అధికారులు ఘనస్వాగతం పలికారు. సాలిడ్ అండ్ లిక్విడ్ రీసోర్స్ మేనేజ్‌మెంట్‌పై కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పవన్ తిలకించారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. "సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలి. జలం మనకు పూజ్యనీయం. అది కాలుష్యం కాకుండా కాపాడుకోవాలి. ప్రస్తుతం ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇబ్బందులు వస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల ఆవులు చనిపోవడం బాధగా ఉంది. చెత్తను రీసైక్లింగ్ చేసి పంచాయతీలు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలి. ఎస్ఎల్ఆర్ఎంను తొలుత పిఠాపురం నుంచే ప్రారంభిస్తాం. వేస్ట్ మేనేజ్‌మెంట్, పరిశుభ్రతను ప్రజలు బాధ్యతగా తీసుకోవాలి. ఒక్కో



పంచాయతీలో చెత్త సేకరించి సంపద సృష్టించే ప్రయత్నం చేస్తాం. చెత్తతో ఏటా రూ. 2,643 కోట్ల ఆదాయం తీసుకు రావచ్చు. రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు వీలవుతుంది. ఒక్క రోజులో పంచాయతీల దుస్థితిని మార్చలేం. మార్పు తెచ్చేందుకు కొంత సమయం పడుతుంది" అని పవన్ వ్యాఖ్యానించారు.

## వైఎస్సార్సీపీలో వైఎస్సార్ నాది: షర్మిల

అమరావతి :ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల టిడిపి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను చెప్పి అధికారంలోకి వచ్చి నెల రోజులు గడిచిందని ఇప్పటివరకు చేసిందేమీ లేదన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తామని ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోలేదని, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో విజయవంతమైన ఈ పథకాన్ని అమలు చేయడానికి చంద్రబాబు ఎందుకు ఇంత సమయం తీసుకుంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండో రోజే ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు అతీగతీ లేదన్నారు. తల్లికి వందనం పేరుతో తీసుకు వస్తున్న పథకంలో క్లారిటీ లేదని ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి చదువుకోడానికి ఒక్కొక్కరికి 15000 ఇస్తామని చెప్పి ఇప్పుడు ఎలా ఇస్తారో తెలియకుండా జీవో విడుదల చేశారన్నారు.ఇక ఇదే సమయంలో జగన్ ను టార్గెట్ చేసిన వైఎస్ షర్మిల గతంలో జగన్ కూడా అమ్మ ఒడి పథకం ద్వారా ప్రజలను అట్లానే మోసం చేశారన్నారు. జగన్ ఇచ్చిన హామీని తాను కూడా గతంలో ప్రచారం చేశానని కానీ జగన్ కూడా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై గందరగోళం సృష్టించారని పేర్కొన్న షర్మిల గతంలో వైఎస్ఆర్ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటే



ఇప్పటి ముఖ్యమంత్రులు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను కాపాడే ప్రయత్నం చేయలేదన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలన్నారు. రాత్రి పడిన గుంతలోనే పగలు పడ్డట్టు ఉంది విశాఖ స్టీల్ ప్లాంట్ పరిస్థితి అంటూ షర్మిల మండిపడ్డారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ విగ్రహాల మీద జరుగుతున్న దాడులను ఖండిస్తున్నానని, వైయస్సార్ వైసిపి నాయకుడు కాదని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వైయస్సార్ లేదన్నారు. వైయస్సార్ అందించిన పథకాలు, ఆయన ఆశయాలు వైసీపీలో లేవని ఒకవేళ ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదన్నారు.వైయస్సార్ పూర్తిగా కాంగ్రెస్ మనిషని కాంగ్రెస్లోనే బ్రతికారన్నారు.

## వ్యవసాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అచ్చెన్నాయుడు



అమరావతి: ఏపీ వ్యవసాయశాఖ మంత్రిగా కె.అచ్చెన్నాయుడు శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం అమలు దస్త్రంపై అచ్చెన్నాయుడు తొలి సంతకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వంలో ప్రతి రైతు ఆత్మగౌరవంతో బతకాలనేదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు. వ్యవసాయశాఖలో ఈనెల 23 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి మంగళ, బుధవారం వ్యవసాయ అధికారులు రైతుల వద్దకు వెళ్లి అన్ని విషయాలు వివరించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. గత ఐదేళ్లలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వైకాపా ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కూడా ఇవ్వలేదన్నారు.

## ఏపీ సేద్యానికి అంతర్జాతీయ గుల్బెంకియన్ అవార్డు

దిల్లీ:అంతర్జాతీయ వేదికగా ఆంధ్రప్రదేశ్ సేద్యానికి అరుదైన గుర్తింపు లభించింది. ఈ ఏడాదికి గానూ ప్రతిష్ఠాత్మక 'గుల్బెంకియన్ అవార్డు ' ఏపీ సమాఖ్య ప్రకృతి వ్యవసాయానికి వరించింది.ఒక శాస్త్రవేత్త, మరో సంస్థతో కలిసి ఏపీసీఎన్ఎఫ్ ఈ పురస్కారాన్ని దక్కించుకుంది. పోర్చుగల్‌లోని లిస్బన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయ్‌కుమార్, మహిళా రైతు నాగేంద్రమ్మ నెట్టం ఈ పురస్కారాన్ని అందుకున్నారు. భారత సంతతి అమెరికన్ శాస్త్రవేత్త రతన్ లాల్, ఈజిప్టుకు చెందిన సెకెమ్ స్వచ్ఛందసంస్థకూ అవార్డు లభించింది. ఈ పురస్కారం కింద ఇచ్చే ఒక మిలియన్ యూరోల నగదు బహుమతిని ముగ్గురు విజేతలకు సమానంగా పంచనున్నారు. 117 దేశాల నుంచి వచ్చిన 181 నామినేషన్లతో పోటీపడి ఏపీసీఎన్ఎఫ్ ఈ అవార్డు దక్కించుకుంది. 2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీసీఎన్ఎఫ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. దీనికింద సన్నకారు రైతులు రసాయన ఆధారిత వ్యవసాయం నుంచి సహజ పద్ధతుల్లో సేద్యం




చేసేలా రైతు సాధికార సంస్థ కృషి చేస్తోంది. సేంద్రియ విధానంలో తయారుచేసిన ఎరువును ఉపయోగించడం, దేశీయ విత్తనాలు తిరిగి ప్రవేశపెట్టడం, పంటల వైవిధ్యీకరణ, నేల సారాన్ని కాపాడుతూ సాగు చేయడం వంటి వాటిని ఇది ప్రోత్సహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది రైతులు, ముఖ్యంగా మహిళా రైతులతో కలిసి 5లక్షల హెక్టార్లలో ఈ సంస్థ ప్రకృతి సేద్యం చేస్తోంది.గుల్బెంకియన్ ఫౌండేషన్‌ను 2020లో ఏర్పాటుచేశారు. అప్పటినుంచి మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్న పర్యావరణ మార్పులు, జీవవైవిధ్య నష్టాలు వంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలకు ఏటా ఈ అవార్డులు అందిస్తున్నారు.

## హాథ్రస్ తొక్కిసలాట ఘటనపై పిటిషన్.. విచారణకు సుప్రీం నిరాకరణ

దిల్లీ: సంచలనం సృష్టించిన హాథ్రస్ తొక్కిసలాట ఘటనపై విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించింది.ఇటువంటి కేసులు దేశ ప్రజలను కలవరపెడుతున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు జె.బి.పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఇటువంటి కేసులను పరిష్కరించేందుకు హైకోర్టులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంటూ, ఈ విషయంలో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌ను ఆదేశించింది.జులై 2న జరిగిన హాథ్రస్ తొక్కిసలాట ఘటనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీని నియమించాలని పిటిషనర్ విశాల్ తివారీ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు క్షతగాత్రులకు వెంటనే వైద్యం అందించడానికి వైద్యశాలలు అందుబాటులో



లేకపోవడం దేశంలో ఉన్న పెద్ద సమస్యగా పిటిషనర్ పేర్కొన్నారు. ఈ సమస్యపై సుప్రీం దృష్టి పెట్టాలని కోరగా, సీజేఐ దీనిని తిరస్కరించారు.జులై 2న హాథ్రస్ జిల్లాలో ఉన్న ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. 80 వేల మంది భక్తులు హాజరవుతారని నిర్వాహకులు పోలీసుల నుంచి అనుమతి తీసుకున్నారు. అయితే 2.5 లక్షలకు పైగా ప్రజలు వచ్చినట్లు తేలింది. భోలే బాబా వెళ్తుండగా ఆయన దర్శనం కోసం ప్రజలు ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగి 121 మంది మృతి చెందారు. ఈ కేసులో ఇప్పటివరకు 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

# సముద్ర తీరం వద్ద పటిష్ట చర్యలు ఏర్పాటు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 12 : సముద్రతీర ప్రాంతాలకు వచ్చే యాత్రికుల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం, వాడరేవు సముద్ర తీరాలకు యాత్రికులను అనుమతించిన తరుణంలో శుక్రవారం ఎస్పీ యాత్రికులకు పలు సూచనలు సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం, వాడరేవు సముద్ర తీరాలకు ఎక్కువ సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. గత నెలలో చోటుచేసుకున్న వరుస ప్రమాదాలలో యాత్రికులు మృత్యువాత పడడంతో తగిన భద్రతాపరమైన చర్యలు తీసుకోవడానికి తాత్కాలికంగా బాపట్ల జిల్లాలోని సముద్రతీరంలోకి యాత్రికులను అనుమతించలేదన్నారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్ నిర్వాహకులతో కమిటీ ఏర్పాటు చేసి వారి సహకారంతో యాత్రికులు సముద్రంలో మునిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను నియమించడం జరిగిందన్నారు. గజ ఈతగాళ్లకు రక్షణగా లైఫ్ బాయ్, లైఫ్ జాకెట్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ లను, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సివిల్, మెరైన్ పోలీస్ లతో సముద్ర తీరం వెంబడి గస్తీ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా రక్షణ



పరమైన తగిన భద్రత చర్యలు తీసుకున్న అనంతరం యాత్రికులను తిరిగి అనుమతించడం జరిగిందని తెలిపారు. పోలీసులు సూచించే సూచనలు, హెచ్చరికలు యాత్రికుల రక్షణ, భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలో మునగరాదని, సముద్రపు అలల యొక్క ఆటుపోట్లను గమనిస్తూ సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లకుండా పోలీస్ వారు సూచించిన లోతు వరకే వెళ్లి స్నానాలు ఆచరించాలన్నారు. యువకులు, విద్యార్థులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారన్నారు కనుక సముద్ర స్నానాలు ఆచరించడానికి విచ్చేసే యువకుల పై నిఘా వుంచడం జరుగుతుందని తెలిపారు. యాత్రికులు పోలీసు వారికి సహకరించి, వారి సూచనలు పాటిస్తూ, ఆనందంగా, ఆహ్లాదకరంగా గడిపి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. యాత్రికులు పోలీస్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తీరప్రాంతాలలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలో మునగరాదని వివరించారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సముద్రంలో మునగాలని తెలిపారు. పోలీస్ శాఖ ఎరుపు రంగు జెండాలు ఏర్పాటుచేసి సూచించిన లోతు వరకే వెళ్ళాలి, అంతకు మించి లోతుకు వెళ్ళరాదన్నారు. ఇతర యాత్రికులకు ఇబ్బంది కలిగే విధంగా, గౌరవానికి భంగం కలిగే విధంగా వ్యవహరించరాదన్నారు. పిల్లలు, వృద్దులు లోతుకు వెళ్ళకుండా వారి సంరక్షకుల సమక్షంలో మునగాలన్నారు. యాత్రికులు వారి వాహనాలను సురక్షిత ప్రదేశాలలో పార్క్ చేసుకోవాలన్నారు. యాత్రికులు వారి విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. సముద్రం ఆటుపోట్లకు గురి అవుతున్నప్పుడు పోలీస్ సిబ్బంది పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ ద్వారా చెప్పే సూచనలను పాటించాలన్నారు. హెచ్చరిక బోర్డు లలో ఉన్న సూచనలను తప్పని సరిగా పాటించాలన్నారు. విధులలో ఉన్న పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు.

# 2024- 25 లో రూ.13102 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆమోదం



- బ్యాంకర్లు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను అధిగమించాలి
- జిల్లా ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు ఇవ్వాలి:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 12 : అన్నమయ్య జిల్లాకు సంబంధించి 2024- 25 లో రూ. 13102 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆమోదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటీ(డిసిసి)మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సి)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023- 24 ఆర్థిక సంవత్సరంలో నాల్గవ త్రైమాసికం మార్చి 31 నాటికి బ్యాంకులు సాధించిన ప్రగతి, అలాగే 2024- 25 కు ప్రతిపాదిత వార్షిక రుణ ప్రణాళిక అంశాలపై జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జి. ఆంజనేయులు కలెక్టరుకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. 2023-24 వార్షిక రుణ ప్రణాళికలో మార్చి 31 నాల్గవ త్రైమాసికం చివరినాటికి జిల్లాలో మొత్తంగా రూ. 11,514 కోట్లు లక్ష్యం కాగా, రూ. 14,678 కోట్ల రుణాలు అందించి 127.46 శాతం ప్రగతి సాధించడంపై బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా జిల్లా ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. గత సంవత్సరం ప్రాధాన్యత రంగంలో మనం సాధించిన ప్రగతి ఎంత, ఈ ఏడాది సాధించాల్సిన లక్ష్యం ఎంత అన్నది ముఖ్యం. ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలకు అధిక ప్రాధాన్యతతో దాదాపు 40 శాతం మేర రుణాలు ఇవ్వాల్సి ఉంటుందని. ఈ విషయాన్ని బ్యాంకర్లు తమ కిందిస్థాయి బ్రాంచ్ లకు కూడా తెలియజేసి రుణాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. 2024 - 25 కు ప్రవేశపెట్టిన రూ. 13102కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో... ప్రాధాన్యత రంగాలకు రూ. 11338కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు. 1764 కోట్లు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగాలు మరియు ప్రభుత్వ పథకాల రుణాల మంజూరులో బ్యాంకర్లు తమ లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. ఈ ఏడాది ప్రతిపాదిత వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ రుణాలు రూ. 9586కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రూ. 116 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ 16 కోట్లు మొత్తంగా వ్యవసాయ రంగానికి రూ 9718 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయ ఆధారిత అన్నమయ్య జిల్లాలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మరియు ప్రోత్సహించడం కొరకు సూక్ష్మ చిన్న మధ్య తరహా యూనిట్లు(%మీవీజు%) లకు రూ. 1159 కోట్లు రుణాలు అందించాలని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు రూటు 133 కోట్లు, విద్యా రుణాలు 58 కోట్లు, ఇతరత్రా రుణాలకు రూ. 270 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని మహిళా సంఘాలకు జీవనోపాధికి నిర్దేశించిన రుణాలు, స్టాండప్ ఇండియా అంశాలలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు బ్యాంకర్లు తమ వంతు తోడ్పాటు అందించి అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే వ్యవసాయంలో ఆరుగాలం శ్రమిస్తున్న కౌలు రైతులు, చేనేతలకు కూడా విరివిగా రుణాలు అందించి ఆదుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి వ్యవసాయ శాఖ నాబార్డు బ్యాంకులు సమన్వయంగా చర్చించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే కార్యాచరణతో ముందుకు రావాలన్నారు. జిల్లాలో జనాభా ప్రాతిపదికన జిల్లా వ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఈ మేరకు అవసరమైన చోట బ్రాంచ్ లను ఏర్పాటు చేసేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకర్లతో కలిసి 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జి. ఆంజనేయులు, ఎస్బిఐ ఆర్ఎం పి. మురళి నాయక్, నాబార్డ్ ఏజీఎం విజయ్ విహారి, దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్, యూనియన్, సప్తగిరి బ్యాంక్ ఆర్ఎంలు, వివిధ బ్యాంకర్లు, జిల్లా అధికారులు, డిక్కీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 12 : విద్యార్థులకు అమ్మ పేరుతో ఒక మొక్క ను నాటి దాన్ని బ్రతికించాలని, చెట్లు నాటి వాటిని బ్రతికించాలని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. వెంకట సుధాకర్ అన్నారు. అమ్మ పేరిట మొక్క నాటుదాం కార్యక్రమం మండల పరిధిలోని కొండుబోట్ల వారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట సుధాకర్, ఏ.ఎం.ఓ బి. మోజెస్, జీసిడిఓ చారులత, హెడ్ మాస్టర్ కెవి సుబ్బారావు, ఉపాధ్యాయులు మరియు షుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు షుమారు 100 వివిధ రకాల మొక్కలను పాటశాల ఆవరణ లో నాటారు. ఈ సందర్భంగా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. వెంకట సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు అమ్మ పేరుతో ఒక మొక్క ను నాటి దాన్ని బ్రతికించాలని, చెట్లు నాటి వాటిని బ్రతికించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాటశాలల్లో 2500 మొక్కలు ఈ వారం లో నాతబోతున్నట్లుగా ఆయన తెలిపారు.



# ఎంపీపీ,జడ్పీటీసీ లు పదవికి రాజీనామా చేయాలి

## జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ డిమాండ్



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) జూలై 12 : మండలం లో వైస్సార్సీపీ పార్టీకి చెందిన ఎంపీపీ దస్తగిరి,జడ్పీటీసీ బైసాని జ్యోతి మంత్రి నారాలోకేష్ ని అనుచిత వ్యాఖ్యలతో హేళనచేస్తూ మాట్లాడారు. దానికి క్షమాపణ చెప్పాలని టీడీపీ వర్గాలు ఈరోజు తలపెట్టిన మండలస్థాయి సర్వసభ సమావేశానికి రాగా ఈసభకు మండలస్థాయి వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులెవ్వరూ హాజరు కాలేదు. ఈసందర్భంగా అనుచితవ్యాఖ్యలతో రెచ్చి పోయిన నాయకులు ఎవ్వరూరాకపోవడంతో సభ వాయిదా వేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎంపిడిఓ కార్యాలయం ముందర జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలో నైతిక విలువలు లేని వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామా చెయ్యాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీనుండి టీడీపీ వాణిజ్య విభాగాల అధ్యక్షులు ఎల్లా రెడ్డి,డి ఆర్ వెంకటరమణ రెడ్డి ,పిచ్చల వాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర,తెట్టు ఉపసర్పంచ్ భాస్కర,పులగంటి సూరి,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సదాశివ,పార్లమెంట్ కార్యదర్శి మోహనరెడ్డి,రాజంపేట పార్లమెం ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా, బిజేపీ మండలాధ్యక్షులు రజాక్,మునీంద్ర,బాబు, శంకర్ రెడ్డి, రమేష్, మధుకర్ రెడ్డి చంద్ర శేఖర్ రాజు, లక్ష్మన్న, నరసింహులు, షమీర్, మల్లికార్జున ,ఆలం వల్లి తదితరులు పాల్గొన్నారు.

# అధికమొత్తంలో పట్టుబడ్డ గంజాయి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 12 : జిల్లాలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్లాన్ అఫ్ యాక్షన్ ను పటిష్టంగా అమలు చేస్తున్నారు. ఎస్పీ ఆదేశాలతో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ అదికారులు, సిబ్బంది అనుమానిత ప్రదేశాలలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చీరాల నుండి కారంచేడు వైపు వెళ్ళు మార్గంలో దండుబాట రోడ్డులో ఈపురుపాలెం వైపు గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని అందిన గోప్యమైన సమాచారంతో ఎస్పీ ఆదేశాల మేరకు, చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ జి. సోమశేఖర్ వారి సిబ్బందితో కలిసి వెళ్లి కచ్చితమైన ప్రణాళికతో ఆ ప్రదేశంలో రైడ్ చేసి 5 మంది అనుమానితులను అదుపులోకి తీసుకొని వారిని విచారించి, వారి వద్ద వున్న సుమారు 6కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసి 5గురు ముద్దాయిలను అరెస్టు చెయ్యడం జరిగింది. ఉజిలిపేట కు చెందిన మాడపాటి వీరజనేయులు, రాజు జయ లక్ష్మి, వల్లభ శామ్యూల్, నల్లగొర్ల రాజేష్, కావూరి నాని అనే నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల యువత ఎక్కువగా ప్రభావితం అవుతున్నారని, వారి ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందని, గంజాయి మత్తులో నేరాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని అనుమానిత ప్రదేశాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రాబడిన సమాచారం మేరకు చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుబాడు రోడ్డులో 5 మంది ముద్దాయిలను చీరాల టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి. సోమశేఖర్ వారి సిబ్బంది సహకారంతో అరెస్ట్ చేసి 6 కేజీల గంజాయిని సీజ్



చేసినారని, జూలై 9 న చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజిలిపేట సచివాలయం సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఏమెలమ్మను చీరాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి 800 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి కలిగి ఉన్న, అక్రమంగా రవాణా చేస్తున్నా, విక్రయిస్తున్నా, నూతన చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని, పిడి యాక్ట్ అమలు చెయ్యడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఎవరైనా గంజాయికి బానిసలై దాని బారి నుండి బయటపడాలనుకునే వారు పోలీస్ శాఖను సంప్రదిస్తే రిహాబిలిటేషన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా వాటిని సేవిస్తున్న, విక్రయిస్తున్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు గాని, డయల్ 100/112 నెంబర్ లకు గాని కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. చాకచక్యంగా రైడ్ నిర్వహించిన చీరాల 2 టౌన్ సిఐ జి. సోమశేఖర్, ఎస్.ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ డి. శివ ప్రసాద్, కానిస్టేబుల్ లు ఎం. శ్రీనివాస్, షేక్. నాగూర్ వలి, ఎస్. ఆంజనేయులు, మహిళా కానిస్టేబుల్ యన్. స్వరూప లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయ వంతం చేయండి




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 12 : రాయచోటి పట్టణంలో ఈ నెల 14 వ తేదిన నిర్వహిం ప తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఏం.ఏ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ ఎస్ నహవీల్ భాష, లైఫ్ కేర్ క్లినిక్ వైద్యులు డాక్టర్ జక్రియ అహ్మద్, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ లు కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ శిబిరము ఎంఏ వెల్ఫేర్ సొసైటీ, లైఫ్ కేర్ క్లినిక్, షిఫా ఆస్పత్రిల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుందన్నారు. పట్టణంలో ఎక్కువ శాతం పేదలు ఉన్న కొత్తపల్లి ప్రాంత ప్రజల సౌకర్యార్థం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. పట్టణంలోని బడికరిమియా మసీదు ఆవరణంలో శిబిరం జరుగుతుందన్నారు. శిబిరాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ఆయనతో పాటు ముఖ్య అతిథులుగా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, మాజీ టీటీడీ బోర్డు సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబులు హాజరవుతారన్నారు. శిబిరానికి విచ్చేయు రోగులకు స్పెషలిస్ట్ డాక్టర్ లచే ఉచిత వైద్య సేవలు అందించబడ తాయన్నారు. అలాగే రోగులకు అవసరమైన మందులను తమ ఎంఏ వెల్ఫేర్ సొసైటీ తరపున ఉచితంగా అందచేస్తామన్నారు. రాయచోటితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు ఏజాస్ భాష, షేక్ రబ్బానీ, షేక్ మొహమ్మద్ గౌస్, ఖాదర్ బాషా(శివాజీ బీడి), షేక్ మన్సూర్ అలీ, అభు బాకర్, జాఫర్, జాబీవుల్లా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం పేపర్ బ్యాగ్స్ వాడుదాం: హెచ్.ఎం.సావిత్రి



రాయల్ జర్నలిజం ( వాల్మీకిపురం) జులై 12 : వాల్మీకిపురం పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 35వ ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి. చిత్తూరు వారి ఆధ్వర్యంలో ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. సావిత్రి మాట్లాడుతూ పర్యావరణానికి హానిచేసే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లను వాడకుండా పేపర్ బ్యాగ్ లను మాత్రమే వాడాలని అన్నారు. వాడిన పేపర్ బ్యాగ్ లను తిరిగి పునఃచక్రియం చేయటం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. అలాగే కాటన్ బ్యాగ్స్, జూట్ బ్యాగ్స్ వాడటం అలవాటు చేసుకోవాలని, మార్కెట్ కు వెళ్లే ముందు తప్పక క్యారీ బ్యాగ్ తీసుకొని వెళ్ళటం వల్ల పర్యావరణాన్ని రక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కేర్ టేక్ ఆఫీసర్రవీంద్రరెడ్డి,ఉపాధ్యాయులు,ఎన్.సి.సి. క్యాడట్స్ పాల్గొన్నారు.

# బి.సి.జి టీకాలపై విద్యార్థులు కు అవగాహన

## డాక్టర్ జులేఖ బేగం



రాయల్ జర్నలిజం (వాల్మీంకిపురం) జులై 12 : వాల్మీకిపురం మండలం లోని చింతపర్తి పి. హెచ్.సి. పరిధిలో ఉన్న చింతపర్తి లోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కు డాక్టర్ జులేఖ బేగం ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా, డెంగీ, లెప్రసి మరియు పెద్దల బి.సి.జి. టీకాలపై అవగాహన ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్ప రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. స్టాప్ డయేరియా లో భాగంగా ముందుగా విద్యార్థులు కు చేతుల శుభ్రత లోని 6 దశలను హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ చేసి చూపించి అనంతరం ఒక విద్యార్థి చేత చేయించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. 5సం లోపు ఉన్న పిల్లల ఇంటికి 2 ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ పంపిణీ చేశామని చెప్పారు. అలాగే ఓ. ఆర్. ఎస్. ఎలా తయారు చేసుకోవాలి, ఎక్కడ లభిస్తాయి అని వివరించారు. స్పర్శ,నొప్పి లేని మచ్చలు ,రాగి రంగులో ఉంటాయని,మచ్చ ఉన్న ప్రాంతాల్లో వెంట్రుకలు మొలచవని,చమట పట్టదని ఈలాంటి మచ్చలు ఉంటే లెప్రసి వ్యాధి కావచ్చు అని ఈనెల 18 నుండి ఆగస్ట్ 2వ తేదీ వరకు ఇంటింటి లెప్రసి సర్వే జరుగుతుంది అన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీళ్లు లేకుండా చేసుకోవాలని అన్నారు. పెద్దల బి.సి.జి టీకాలు ఆరు వర్గాల వారు తప్పనిసరిగా వేయించుకోవాలి అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సి. హెచ్. ఓ. ఇందిరా, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, భానుభి, ఏ. ఎన్. ఎమ్. హృదఈస్వరి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఫుడ్స్ ట్రేడర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి పెన్నాడ శ్రీను పుట్టినరోజు వేడుకలు



భీమవరం , జులై 12 (రాయల్ జర్నలిజం): ఆంధ్రప్రదేశ్ సీఫుడ్స్ ట్రేడర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి సరిపిడకల వెంకటేశ్వర రావు (పెన్నాడ శ్రీను) పుట్టినరోజు వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు శ్రేయోభిలాషులు, సీఫుడ్స్ ట్రేడర్స్ అసోసియేషన్ నాయకులు వారిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పెన్నాడ శ్రీను మరెన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని పుట్టినరోజు కేకును కట్ చేశారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, తోట బోగయ్య, ఏం పిచ్చయ్య, సరిపిడకల రామకృష్ణ, పిట్ జోన్ జిమ్ రాకేష్, రుద్రరాజు గోపాలకృష్ణంరాజు, ముదునూరి బంగారాజు, వెలగలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాదే మహేష్



నల్లగొండ : జై తెలంగాణ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ జై భారత్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాదే మహేష్ ను నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 21వ తారీఖున తెలంగాణ హనుమకొండలో జరిగే సమావేశంలో మహేష్ నియామక పత్రం అందుకుంటారని తెలిపారు . హనుమకొండ యాదాద్రి జిల్లాలో జూలై 21న ఆర్ టి ఐ 2005 చట్టంపై సమావేశం మరియు అవగాహన సదస్సు ఉంటుందని జిల్లా అధ్యక్షులు జే వెంకట్ రాజు వరంగల్ తెలియజేశారు

## నారా లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు పై జంగా రాఘవరెడ్డి ఫైర్

### భగ్గుమన్న టీడీపీ శ్రేణులు



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) జూలై 12 : గత సంవత్సరం లో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్ర సమయంలో వైసీపీ ఎంపీపీ దస్తగిరి లోకేష్ పై బండ బూతులు తిడుతూ అనుచిత వ్యాక్యలు చేశావ్ .ఇప్పుడు ఎక్కడ దక్కున్నావొ బయటికి రా అని అంటూ మాజీ మండల అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. ఈ పాదయాత్ర మదనపల్లె నుంచి అంగళ్లు మీదుగా వెళ్లి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ములకలచెరువుతో ముగిసింది. ఆ సమయంలో లోకేష్ పై దాడి చేయించేందుకు దస్తగిరి విఫలయత్నం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పాదయాత్ర ముగిసిన తర్వాత ములకలచెరువులో ప్రెస్ మీట్ పెట్టి లోకేష్ ను నోటికొచ్చినట్టు మాట్లాడారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కురబలకోట మండల సర్వసభ్య సమావేశం ఉన్నందున టీడీపీ పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు అక్కడికి చేరుకున్నాయి. విషయం గ్రహించిన వైసీపీ శ్రేణులెవ్వరూ ఎంపీడీవో కార్యాలయం వైపు రాకపోవటంతో మధ్యాహ్నం దాకా ఎదురుచూసి వెనుదిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిస్టర్ దస్తగిరి ఎక్కడ దాక్కున్నావ్ నీకు దమ్ముంటే రా బయటకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారమదంతో లోకేష్ బాబును దూషించిన నిన్ను అంతతేలిగ్గా వదలబోమంటూ హెచ్చరించారు. పోలీసులు, రౌడీలను అడ్డం పెట్టుకొని అడ్డదారిలో పదవులు పొందిన వైసీపీ నాయకులంతా వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. దొడ్డిదారిలో పదవులు చేపట్టినవారి బుద్ధులుకూడా అలాగే ఉంటాయని ఆరోపించారు ధ్వజమెత్తారు. నువ్వు చేసిన అనుచిత వ్యాఖ్యలు అంగళ్లు మూడు రోడ్ల కూడలిలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాదం వారిపల్లె సర్పంచ్ డి ఆర్ .వెంకటరమణ రెడ్డి ,మాజీ సర్పంచ్ శివనారాయన ,వాసుదేవ నాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థు కంప్యూటర్స్ పై ప్రాథమిక స్థాయిలోనే అవగాహన ఏర్పరచుకోవాలి



భీమవరం, జులై 12 (రాయల్ జర్నలిజం): విద్యార్థినీ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి కంప్యూటర్ పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు పేర్కొన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కాళ్ల మండలం కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ ఫౌండేషన్ పేరిట ఎక్స్ప్లోరింగ్ కంప్యూటర్ బ్రెయిన్ అండ్ ఎం ఎస్ ఆఫీస్ పేరిట 3 రోజులు పాటు వర్క్ షాప్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి మాట్లాడుతూ ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల తమ పాఠశాల విద్యార్థులు ఉన్నతికి అందిస్తున్న సహాయ సహకారాలకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. టెక్నాలజీ పరంగా నేటి ఆధునిక ప్రపంచం పరుగులు తీస్తోంది ,ఈ మేరకు ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కూడా కంప్యూటర్ పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి వెల్లడించారు. కార్యక్రమంలో పూర్ణచంద్ర,అంజన,హర్షిత,శ్రీవల్లి పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి:ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం, : రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అందరి వాడని, ఆయన వ్రాసిన రాజ్యాంగం చాలా గొప్పదని, ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. దళిత ఐక్యవేదిక నాయకులు ఎమ్మెల్యే అంజిబాబును కలిసి భారత రాజ్యాంగ ప్రతిని అందజేశారు.

## రోటరీ క్లబ్ వారి ఆత్మీయ సమావేశం

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 12 : గోపరాజు రామచంద్ర రావు రుక్మిణి చారిటబుల్ ట్రస్ట్, విలేజ్ వెల్నెస్ వారి సంస్థ సభ్యులైన వడ్లకొండ శ్రావణ్ వడ్లకొండ విజేత, వడ్లకొండ రాహుల్, వడ్లకొండ దివ్య లు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కు రావడం జరిగింది. ఈ ఆత్మీయ కలయికలో వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు వివరించారు. ఇకముందు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల లో చేయబోయే సేవా కార్యక్రమాల్లో కూడా మా వంతు పాలుపంచుకుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్తా, కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు, సీనియర్ రోటరీ సభ్యులు ఇ.హరిబాబు,యస్. రమేష్ లను వారు సన్మానించడం అదేవిధంగా వారిని కూడా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల తరఫున వారిని మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల శ్రీనివాసరావు, కోట వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ ఉత్సవానికి సుగవాసి ప్రసాద్ బాబు కు ఆహ్వానం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 12 : రాయచోటి నియోజకవర్గం చిన్నమండం టౌన్ లో బుదవారం అనగా ఈ నెల 17న జరుగు శ్రీ హజరత్ గంధపు పీరు వారి పీర్ల పండుగ కార్యక్రమాన్ని ఈసంవత్సరం కడప వాస్తవ్యులు షేక్ రియజుద్దీన్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఉత్సవ కమిటీ సభ్యులు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు తన కార్యాలయంలో కలుసుకుని పీర్ల పండుగ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించినారు ఈకార్యక్రమంలో గౌస్ సాబ్,సాదక్ అలి ఖాన్,ముషయద్ అలి ఖాన్,బాబ్జీ, ,సైఫుల్లా ఖాన్, వాజిద్ ఖాన్, హిదాయత్ ఖాన్, అబిద్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి



- మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలి
- ఏలూరులోని కస్తూరిబా బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- విద్యార్థినులతో సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్
- పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేస్తా: జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు , జులై 12 (రాయల్ జర్నలిజం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కస్తూరిబా బాలికోన్నత పాఠశాలను శుక్రవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి విద్యా బోధన , మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనా ఉండాలన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, అందుకు తగిన విధంగా విద్యా ఫలితాలు ఉండాలన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి విద్యార్థినీ, విద్యార్థులలో పౌష్టికాహారలోపం లేకుండా ఉండేలా మధ్యాహ్న భోజనంలో ప్రతీ రోజు పౌష్టికాహారంతో ప్రత్యేక మెనూను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, దీంతో పాటు అంతేకాక చిక్కీలు కూడా అందిస్తున్నది, నిర్దేశించిన మెనూను ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. తాను తన జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తన పరిశీలనలో తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కిచెన్ ని పరిశీలించి వంట సరుకుల నాణ్యత, కోడిగుడ్ల పరిమాణం, చిక్కీ ల నాణ్యత, భోజనం నాణ్యత ను, కిచెన్ లో పరిశుభ్రతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, వండిన ఆహారం పరిమాణంలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆహారం వండే విధానం, మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించాలన్నారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా తెలియజేయాలని, భోజనానికి ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని తెలియజేస్తూ పరిశీలించాలన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యా కానుక కింద అందించిన బ్యాగ్ లు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందరికీ అందాయా అని విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను గురించి కూడా విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యా శాఖాధికారులు కూడా తరచూ తమపరిధిలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజన నాణ్యత పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖాధికారి అబ్రహం, నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, తహసీల్దార్ మురార్జీ, ఎంఈఓ ఆర్. రంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుని జి. సునీత, ప్రభృతులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం కోరంలేక వాయిదా : ఎంపీడీఓ




రాయల్ జర్నలిజం ( కురబలకోట ) జూలై 12 : కురబలకోట మండల సర్వసభ్య సమావేశం కోరంలేక వాయిదా పడిందని ఎంపీడీఓ హరినారాయన్ తెలిపారు. శుక్రవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశంకు వైస్సార్సీపీ ఎంపీపీ,జడ్పీటీసీ ,ఎంపీటీసీ లు అందరూ సభ్యులు గైర్హాజరు కావడంతో వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పిచ్చలవాండ్లపల్లెకు చెందిన ఒకే ఒక ఎంపీటీసీ సభ్యుడు మాత్రమే హాజరు కావడంతో కోరం కోసం ఎదురుచూసి చివరకు ఎంపీడీవో హరినారాయణ సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇద్దరు ముగ్గురు మినహా మండలంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ అంతా వైసీపీకి చెందినవారే ఉన్నారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో వైసీపీ అధికారంలో ఉండగా టిడిపి శ్రేణులపై రౌడీయిజాలు, దౌర్జన్యాలు చేసిన కారణంగా ఏం జరుగుతుందో అనే భయంతో ఈ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైనట్లు తెలుస్తోందని అనుకొంటున్నారు.

## మధ్యాహ్న భోజనం మెనూ అమల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలి: కలెక్టర్



పాలకోడేరు, జులై 12 (రాయల్ జర్నలిజం) :మధ్యాహ్న భోజనం మెనూ అమల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనంను స్వయంగా రుచి చూసి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం వంటలు తయారు చేసారా లేదా అని పరిశీలించడమే కాకుండా వడ్డించిన పదార్థాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేసారు. రోజువారీ తయారు చేసే వంటలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు అందరూ పాఠశాలలో తప్పక మధ్యాహ్న భోజనం చేయాలని తెలిపారు. గుడ్డు, చిక్క, రాగి జావ తప్పకుండా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరిశుభ్రమైన నీటితో వంటలు చేయాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలం కనుక వంట దగ్గర, వడ్డించే దగ్గర, బోజనం చేయు ప్రదేశం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడు పి.మహేశ్ బాబును ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువు గురించి, కిట్స్ గురించి, పాఠ్యపుస్తకాలు, తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ సంవత్సరం 10వ తరగతి 100% ఉత్తీర్ణత ఉండాలన్నారు. సబ్జెక్టు బాగా నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి ఉపయోగం ఉంటుందని విద్యార్థులకు ఆమె సూచించారు. మధ్యాహ్నం భోజనం పథకం మెనూ బోర్డులను పరిశీలించి మెనూ ప్రకారం భోజనాలు విద్యార్థులకు అందించాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున పిల్లలు ఆరోగ్య అలవాట్లను పాటించాలని సూచించారు. భోజనం ముందు తరువాత చేతులను శుభ్రపరుచు కోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించిన సందర్భంలో విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ, మద్యాహ్న భోజన - పాఠశాల పారిశుద్య జిల్లా కో ఆర్డివీటర్లు కె.కృష్ణారావు, జి.చిన్నియ్య, మండల విద్యాశాఖ అధికారి పి.నాగరాజు, ఉపవిద్యాశాఖాధికారి ఎన్. శ్రీనివాస్. బీమవరం ఎంఈఓ 2, సీఆర్పీలు అన్నపూర్ణ, వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## 6 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 12 : రామసముద్రం మండలంలోని కే సి పల్లి పంచాయతీ ఉప్ప నెల్లి చెరువులో శుక్రవారం పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. 6 మంది పై కేసు నమోదు అయినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సై కి అందిన సమాచారం మేరకు ఇప్పనెల్లి చెరువులు తన బృందముతో వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు వారి దగ్గర నుంచి 480 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ చంద్రశేఖర మాట్లాడుతూ గ్యాంబ్లింగ్ లకు మాసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్ తన బృందం తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పేదలకు ఇళ్ల పథకంపై ప్రభుత్వం తాజా నిర్ణయం..!



అమరావతి : ఏపీ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాలనా పరంగా ప్రక్షాళన కొనసాగిస్తూనే..గత పాలన ముద్ర పూర్తిగా తొలిగించేలా వ్యవహరిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా మార్గదర్శకాలను సిద్ధం చేస్తోంది.జగన్ అధికారంలో ఉన్న సమయంలో తన మానస పుత్రికగా చెప్పుకొన్న నవరత్నాల పైన ప్రస్తుత ప్రభుత్వం కీలక నిర్ణయంతీసుకుంది. పేదల ఇళ్లపై జగన్ బొమ్మలున్న లోగోలు, వైసీపీ రంగులు నిలిపివేయాలని ఆదేశించింది.

**పథకం పేరు మార్పు:** రాష్ట్రంలో పేదల గృహ నిర్మాణ పథకానికి గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పేరును కొత్త ప్రభుత్వం తొలగించింది. పూర్తయిన పేదల ఇళ్లపై జగన్ బొమ్మతో ఉన్న లోగోలు అతికించడం, గత ప్రభుత్వ హయాంలో వేసిన నిర్దిష్ట రంగులను కూడా తక్షణమే నిలిపివేయాలని అన్ని జిల్లాల హౌసింగ్ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. హౌసింగ్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌తోపాటు, కార్పొరేషన్ ద్వారా జారీ చేసే లబ్ధిదారుల కార్డులు, పాస్‌పుస్తకాలు, సర్టిఫికెట్లపై కూడా జగన్ బొమ్మలు, వైసీపీ జెండా రంగులు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అదేశించింది.

**పాత పేర్లతో అమలు :** పేదల ఇళ్ల పథకాలకు కొత్త పేర్లు పెట్టే వరకు 2019కి ముందున్న పాత పేర్లను పునరుద్ధరించాలని హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు సూచించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న పేర్లను మార్పు చేస్తూ అప్పట్లో నిర్నయం తీసుకున్నారు. ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్, ఎన్టీఆర్ స్పెషల్ హౌసింగ్ పథకాలను గత ఐదేళ్లూ వైఎస్ఆర్ రూరల్ హౌసింగ్, వైఎస్ స్పెషల్ హౌసింగ్ పేర్లతో అమలు చేశారు. ఈ రెండు పథకాలను మళ్లీ పాత పేర్లతోనే అమలు చేయనున్నారు.

**మంత్రివర్గంలో నిర్ణయం :** జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని ఇక మీదట వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ గాఅమలు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన లే-అవుట్ల వద్ద వైఎస్సార్ జగనన్న కాలనీ పేరుతో స్వాగత ద్వారాలు (ఆర్చిలు) నిర్మించారు. ఇక మీదట ఈ పేర్లను కూడా నిలిపివేయనున్నారు. ఇక..ఇప్పటికే పేదలకు ఇంటి పథకం పైన మంత్రి పార్థసారథి స్పష్టత ఇచ్చారు. త్వరలోనే పూర్తి స్థాయిలో ఇళ్ల పంపిణీ పైన నిర్ణయం ఉంటుందని వెల్లడించారు. ఈ నెల 16న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఇళ్ల పంపిణీ పైన నిర్ణయం ఉండే ఛాన్స్ ఉంది.

# కేజ్రీవాల్‌కు బెయిల్ - విచారణపై సుప్రీం కీలక నిర్ణయం..!



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ కు భారీ రిలీఫ్ దక్కింది. ఢిల్లీ మద్యం విధానం మనీలాండరింగ్ కేసులో సీఎం కేజ్రీవాల్ బెయిల్‌పై ఇవాళ సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది.కేజ్రీవాల్ అరెస్ట్ లో పలు అంశాలను, సెక్షన్లను పరిశీలించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. తన అరెస్ట్ అక్రమం అంటూ కేజ్రీవాల్ం దాఖలు చేసిన పిటీషన్ పైన విచారించిన సుప్రీంకోర్టు తన తీర్పులో అనేలక అంశాలను ప్రస్తావించింది.తన అరెస్ట్ అక్రమం అంటకూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటీషన్ ను విస్తృత దర్మాసనంకు బదిలీ చేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. అయితే, ఈడీ కేసులో మధ్యంతర బెయిల్ వచ్చినా..సీబీఐ కేసులో కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉండనున్నారు. మద్యం విధానం కేసులో ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను కేజ్రీవాల్ సవాలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్ పై విచారణ జరిపింది. కేజ్రీవాల్, ఈడీ వాదనల అనంతరం మే 17న తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది.ఆ తరవాత జూన్ 20న కేజ్రీవాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేయగా... మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ ఆదేశాలపై గత నెల 25న స్టే ఉత్తర్వులను ఢిల్లీ హైకోర్టు ఇచ్చింది. ఆ తర్వాత అరెస్టు చేసినట్లు సీబీఐ ప్రకటించింది. గత నెల 27న కేజ్రీవాల్ ని అరెస్టు చేసి.. రౌస్ అవెన్యూ కోర్టు ముందు దర్యాప్తు సంస్థ హాజరుపరిచింది. మనీ లాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ ఇంతకుముందే కేజ్రీవాల్‌ను అధికారికంగా అరెస్టు చేసింది. ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ అరెస్టుతో ఏప్రిల్ 1వ తేదీ నుంచి కేజ్రీవాల్ జైలులోనే ఉన్నారు.

# ఏపీని హెచ్చరించిన వాతావరణ శాఖ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతున్నాయి. ఉత్తర కోస్తా తీరం మీద ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో వర్షాలు కురుస్తున్నాయి.మరో రెండు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ప్రభావం కూడా ఏపీపై ఉంటుందని వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

**రాష్ట్రంలో నేడు వర్ష సూచన :** ఉత్తర కోస్తాలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో ఈరోజు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం కోస్తా సముద్ర తీరం వెంబడి వర్షాలు కురుస్తున్నాయి. అంతేకాదు కృష్ణా, గుంటూరు, బాపట్ల, విజయవాడ, ఏలూరు వైపు వర్షాలు కురుస్తున్నాయి.

**నేడు రాష్ట్రంలో వర్షాలు ఇక్కడే :** జులై 13నుంచి జోరు వర్షాలు పడే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో ఈరోజు అర్ధరాత్రి నుంచి వర్షాలు జోరు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ వర్షాలు ఈదురుగాలులు, పిడుగులతో నవోదవుతాయని చెప్తున్నారు. ఇక నేడు శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**పిడుగులతో కూడిన వర్షాలు పడతాయన్న విపత్తుల నిర్వహణా సంస్థ:** అంతేకాదు విజయనగరం, అనకాపల్లి, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, శ్రీ సత్య సాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణా సంస్థ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

**బంగాళాఖాతంలో అల్పపీడనంతోనూ వర్షాలు**

ఇదిలా ఉంటే జులై 15వ తారీఖు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుంది. ఈ అల్పపీడనం విశాఖపట్నం, భువనేశ్వర్ మధ్య తీరాన్ని తాకుతుంది. దీని ప్రభావం తో మధ్య ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర, తెలంగాణాలలో ఈదురుగాలులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశంఉంది. రాయలసీమ లో కూడా మోస్తారు వర్షాలు నమోదవుతాయి.

# రఘురామ ఫిర్యాదు - ఐపీఎస్ అధికారిపై కేసు నమోదు..!




అమరావతి : సీనియర్ పోలీసు అధికారి పై కేసు నమోదు అయింది. గతంలో సీఐడీ డీజీగా పని చేసిన సునీల్ కుమార్ పైన రఘురామ రాజు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేసారు.రఘురామ రాజు వైసీపీ ఎంపీగా ఉన్న సమయంలో నాడు సీఐడీ కేసు నమోదు అయింది. ఆ సమయంలో సీఐడీ అధికారులు తనను కొట్టటంతో పాటుగా హత్యాయత్నంకు పాల్పడ్డారంటూ రఘురామ ఫిర్యాదు చేసారు.ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై కేసు నమోదైంది. టీడీపీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. సునీల్ కుమార్ గతంలో సీఐడీ డీజీగా పని చేశారు. గుంటూరులో కస్టడీకి తీసుకున్న సమయంలో హత్యాయత్నం చేశారని రఘురామ కృష్ణరాజు ఫిర్యాదు చేశారు. కొట్టడమే కాకుండా హత్యాయత్నం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐడీ డీజీ సునీల్ కుమార్‌తోపాటు అతని బృందంలోని పలువురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.తనను అక్రమంగా అరెస్టు చేసి వేధించారని, ఐదుగురు ఆగంతుకులతో దారుణంగా హింసించి వీడియో తీసి అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డికి చూపించారని రఘురామకృష్ణరాజు తెలిపారు. తప్పుడు రిపోర్టు కోసం డాక్టర్లను కూడా మార్చేసిన పరిస్థితి నెలకొందని, అన్ని డాక్యుమెంట్లు తన వద్ద ఉన్నాయని ఆయన వెల్లడించారు. జగన్, సునీల్ ఇద్దరూ కలిసి తనపై కుట్ర పన్నారని ఆరోపించారు. అప్పట్లోనే రఘురామ చేసిన ఆరోపణలు రాజకీయ సంచలనంగా మారాయి. న్యాయస్థానంలోనూ రఘురామ ఇదే అంశాన్ని ప్రస్తావించారు. ఈ కేసు విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# 'లవ్‌షోర్ ఛారిటబుల్ ట్రస్ట్' తనిఖీల్లో ఒళ్లు గగుర్పొడిచే నిజాలు.. సేవా ముసుగులో ఏం చేస్తున్నారు..?



అమరావతి : అనుమానాస్పదం. అంతా అనుమానాస్పదం.. పేరుకి అది మానసిక వికలాంగుల కేంద్రం. కానీ లోపల జరుగుతోంది మాత్రం మొత్తం అనుమానాస్పదమే.. తమిళనాడు నీలగిరి కొండల్లో 'లవ్‌షోర్ ఛారిటబుల్ ట్రస్ట్' నిజంగా మానసిక వికలాంగుల కేంద్రమేనా?లేక ఆ పేరుతో అక్కడ మానవ అవయవాల అక్రమ వ్యాపారం జరుగుతోందా? లేక మానసిక వికలాంగులపై క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారా? ఎందుకు ఇన్ని అనుమానాలు అంటారా? మానసిక వికలాంగుల ఆశ్రమంగా చెబుతున్న ఆ ఆశ్రమంలో పరిస్థితులు అలానే ఉన్నాయి. అంతే కాదు ఆ ఆశ్రమంలో బయటపడ్డ 20 మృతదేహాలతో పాటు, అక్కడ దీనాస్థలో ఉన్న 13 మంది మానసిక వికలాంగులను చూస్తే ఆ అనుమానాలను బలపరుస్తున్నాయి.తమిళనాడులోని నీలగిరి జిల్లాలో అక్రమంగా నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ఆశ్రమంలో పోలీసులు జరిపిన దాడిలో అనూహ్య విషయాలు వెలుగు చూశాయి. పోలీసుల దర్యాప్తులో ఆశ్రమ ప్రాంగణంలో పూడ్చిపెట్టిన 20 మృతదేహాలు బయటపడ్డాయి. ఇవి ఎవరివనే విషయంపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఆశ్రమంలో బందీలుగా ఉన్న 13 మంది మానసిక వికలాంగులకు పోలీసులు విముక్తి కల్పించారు. వీరు ఎక్కడి నుంచి వచ్చారో కూడా తెలియదు. రెండు రోజులుగా పోలీసులు ఈ ఆశ్రమంలో విచారణ జరుపుతున్నారు.1999 నుంచి నీలగిరి కొండల్లో 'లవ్‌షోర్ ఛారిటబుల్ ట్రస్ట్' ఉంది. అయితే షాకింగ్ విషయం ఏంటంటే దీనికి ఎటువంటి అనుమతులు లేకుండా అగస్టీన్ అనే వ్యక్తి 25 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. గత వారం నీలగిరి జిల్లా అధికారులకు ట్రస్ట్‌లో అమానవీయ స్థితిలో మానసిక వికలాంగులు ఉన్నారని ఫిర్యాదు అందింది. దీంతో గుడలూరు పోలీసులు 8 జూలైన 'లవ్‌షోర్ ఛారిటబుల్ ట్రస్ట్' ను పరిశీలించారు. ట్రస్ట్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నారని గుర్తించారు. అంతే కాదు అక్కడ మానసిక వికలాంగులు కనీస సౌకర్యాలు లేని దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారని వారు గుర్తించారు. మరింత ఆందోళనకర విషయం ఏంటంటే.. 20 మందికి పైగా మరణించిన వ్యక్తుల మృతదేహాలను గుట్టు చప్పుడు కాకుండా ఆశ్రమంలోనే పూడ్చిపెట్టినట్లు గుర్తించారు.ఆశ్రమంలో అక్రమంగా 20 మంది మృత దేహాలను పూడ్చడం పై స్థానిక గ్రామ పరిపాలనా అధికారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతుల్లో 20 మంది ఎవరనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. మృతుల శరీర భాగాలను విక్రయించే ప్రయత్నాలపై కూడా అనుమానాలు ఉన్నాయి. దీంతో పోలీసులు ఈ కోణంలోనూ తదుపరి చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో పాటు మానసిక వికలాంగులపై క్లినికల్ ట్రయల్స్ చేస్తున్నారా? అనే కోణంలోనూ తమిళనాడు పోలీసులు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నారు.కాలికట్‌కు చెందిన అగస్టిన్ 'లవ్‌షోర్ ఛారిటబుల్ ట్రస్ట్' మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అగస్టిన్‌తో పాటు ఆయన కుటుంబం ఆశ్రమానికి సమీపంలోని ఇంటిలోనే నివసించారు. అయితే, రెవెన్యూ అధికారులు తనిఖీ చేయడానికి వచ్చినప్పుడు, అగస్టిన్ సంఘటనా స్థలం నుండి పరారయ్యాడు. తమిళనాడు రెవెన్యూ అధికారులు అక్రమంగా నిర్వహిస్తున్న ఆశ్రమాన్ని మూసివేశారు. 'లవ్‌షోర్ ఛారిటబుల్ ట్రస్ట్' సంస్థ స్వచ్ఛంద ట్రస్ట్‌గా నమోదు చేయబడినప్పటికీ, కావాల్సిన అనుమతులు కానీ సౌకర్యాలు కానీ ఇక్కడ లేవు. అంతేకాదు చెన్నైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ లేదా డిఫరెంట్లీ-ఏబుల్డ్ పర్సన్స్ కమీషనరేట్ నుండి మేధో వైకల్యాలు లేదా మానసిక అనారోగ్యాలు ఉన్న వ్యక్తులకు వసతి కల్పించడానికి ట్రస్ట్‌కు అవసరమైన అనుమతులు కూడా లేవు. మొత్తానికి 'లవ్‌షోర్ ఛారిటబుల్ ట్రస్ట్' లో బయటపడ్డ షాకింగ్ ఘటనలతో స్వచ్ఛంద సంస్థల నిర్వహణపై సందేహాలు వస్తున్నాయి.

# అమరావతిని జగన్ ఎందుకు వ్యతిరేకించారు?



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి నగర నిర్మాణం మణిహారమని, ఈ నగర నిర్మాణం ద్వారా ఎంతో మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని 2014లో ఏర్పడిన తెలుగు దేశం ప్రభుత్వం చెప్పింది.ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపో యిన తరువాత హైదరాబాద్‌ను పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. దీని ప్రకారం పదేళ్లు హైదరాబాద్‌లోనే ఉంటూ ఏపీలో కొత్తగా రాజధాని నిర్మించుకోవచ్చు. ఆర్థిక కార్యకలాపాలు మెరుగుగా ఉండేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవచ్చు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీ కాబట్టి తెలంగాణకు మరో ప్రతేకమైన రాజధాని నగరం అవసరం లేదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఆ స్థాయి నగరం కావాలంటే విజయవాడ, గుంటూరు నగరాలు జంట నగరాలుగా కలిసి పోవాల్సి ఉంటుంది. ఈ ఆలోచనతోనే అప్పటి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు విజయవాడ, గుంటూరు నగరాలకు పైభాగాన, రెండు నగరాలకు 25 కిలో మీటర్ల దూరంలో తుళ్లూరు ప్రాంతాన్ని ఎంపిక చేసి సచివాలయం నిర్మించాలని నిర్ణయించారు. ఆ ప్రాంతానికి అమరావతిగా పేరు పెట్టారు. అందుకు కావాల్సిన ప్రతిపాదనలు తయారు చేసి ప్రపంచ వ్యాప్తంగా అమరావతి నిర్మాణం చేపట్టినట్లు ప్రచారం తీసుకొచ్చారు. పెట్టబడి దారులను ఆహ్వానించారు.

**అమరావతి కోసం ప్రత్యేకంగా భూ సమీకరణ**

అమరావతి నగరాన్ని నిర్మించేందుకు స్థానిక రైతుల నుంచి 53,748 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ (భూ సమీకరణ చట్టం)ద్వారా ప్రభుత్వం సేకరించింది. ఈ భూమిని ప్లాట్లుగా వేసి కొన్ని నివాసాలకు, కొన్ని వ్యాపారాలకు రైతులకు ఇచ్చే ఒప్పందంపై ల్యాండ్ పూలింగ్ జరిగింది. రైతులకు ఇవ్వగా మిగిలిన భూమిలో ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడి దారుల భవనాల నిర్మాణాలు చేపడతారు. దీంతో అమరావతి పెద్ద నగరంగా ఏర్పాటవుతుంది. అమరావతిని కలుపుతూ రహదారులు ఏర్పాటు చేస్తారు. దేశంలోని ఏ ప్రాంతం నుంచైనా అమరావతి మీదుగా వెళ్లేందుకు వీలు కల్పిస్తారు. ఇలా అమరాతి ప్రతిపాదనలు రెడీ అయి పనులు మొదలయ్యాయి.

**అమరావతిని జగన్ ఎందుకు వద్దనుకున్నారు...**

2019 ఎన్నికల ప్రచారంలో అమరావతిని తాను వచ్చిన తరువాత అభివృద్ధి చేస్తానని వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచి సీఎం అయ్యారు. అసెంబ్లీ మొదటి సమావేశాల్లోనే అమరావతి లెజిస్లేటివ్ రాజధానిగా ఉంటుందని, రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, విశాఖపట్నం పరిపాలనా రాజధాని, అమరావతి లెజిస్లేటివ్ రాజధాని, కర్నూలు న్యాయ రాజధానిగా ఉంటుందని ప్రకటించి అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టారు.అమరావతికి భూములు ఇచ్చిన వారిలో ఎక్కువ మంది కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారని, భూములు ఇచ్చిన రైతులు తప్ప వేరే వారు నివశించేందుకు అవకాశం లేకుండా చంద్రబాబు చేశాడని, ఇది ఒక వర్గానికే పరిమితం అవుతుందని, పేదలు నడిచేందుకు కూడా అమరావతి అంగీకరించదని జగన్ భావించడమే కాకుండా పలు సందర్భాల్లో తన మనసులోని మాటను పరోక్షంగా చెప్పారు. అందుకే ఈ ప్రాంతంలో పేదలు కూడా నివశించేందుకు వీలుగా 50 వేల మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తున్నట్లు ప్రకటించి పంపిణీ చేశారు. ఈ పట్టాల పంపిణీపై తెలుగుదేశం పార్టీ వారు కోర్టులో కేసు వేశారు. ప్రస్తుతం ఇది పెండింగ్‌లో ఉంది. పైగా అమరావతి పేరును తన శత్రువైన రామోజీరావు ప్రతిపాదించారు. ఆయన సూచన మేరకు చంద్రబాబు అమరావతి పేరు పెట్టారు. చంద్రబాబు హయాంలో పనులు మొదలు పెట్టారు. తన హయాంలో నిర్మించినా చంద్రబాబుకే పేరు వస్తుందననే ఆలోచన కూడా అమరావతిని ముందుకు కదలకుండా చేసిందని చెప్పొచ్చు. ఎప్పుడో అభివృద్ధి జరుగుతుందని ఆలోచించే కంటే అభివృద్ధి చెందిన నగరంగా ఉన్న విశాఖపట్నం అన్ని విధాల పరిపాలనా రాజధానికి అనుకూలంగా ఉంటుందని జగన్ వాదించారు. వారి మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకుల ద్వారా చెప్పించారు. చంద్రబాబుపై ఉన్న ద్వేషం, ఆయన సామాజిక వర్గానికి అమరావతిలో పెద్ద పీట వేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోయారనేది రాజకీయ పరిశీలకుల మాట. అమరావతిని అడ్డుకుని నిలబడలేక పోయిన జగన్అమరావతి రాజధాని నిర్మాణాన్ని వదిలేసిన జగన్‌కు అన్నీ ఎదురు దెబ్బలే తగిలాయి. కేంద్రంతో సంప్రదించకుండా మూడు రాజధానుల బిల్లులు అసెంబ్లీలో పెట్టిన జగన్ ఆ బిల్లును ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు కూడా జగన్‌కు మొటిక్కాయలు వేసింది. అమరావతి రాజధానిగా ఉంటుందని, దానిని మార్చే అధికారం జగన్ ప్రభుత్వానికి లేదని తీర్పు వెల్లడించింది. అమరావతి రాజధానిగా ఉండాలని రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లుగా ఉద్యమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి కూడా కనిపించని వ్యతిరేకత జగన్‌పై వచ్చింది. రాజధాని అంశంలో తీసుకున్న నిర్ణయాలు ఒక్కటి కూడా సక్సెస్ కాలేదు. అయినా మొండి పట్టుదలతో అడుగులు వేశారు. ప్రజలు 2024లో జరిగిన ఎన్నికల్లో పూర్తి స్థాయిలో జగన్ ప్రభుత్వాన్ని తిరస్కరించారు. తిరిగి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు.

# గన్నవరం హైవే పై అర్ధరాత్రి ఆగిన ట్రావెల్స్ బస్సు.. ఏకంగా 36 మంది ప్రయాణికులు !



అమరావతి : కృష్ణా జిల్లా గన్నవరం బాపులపాడు హైవే పై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రయాణీకులు అగచాట్లు పడ్డారు. తెల్లవారుజాము నుంచి హైవేపై బస్సు నిలిచిపోయింది.బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. వైజాగ్ నుండి హైదరాబాద్ వెళుతుండగా అర్ధరాత్రి 2 గంటలకు ఆగిపోయింది ఎలిగన్స్ ట్రావెల్ బస్సు. దీంతో అర్ధరాత్రి 2 గంటల నుండి చిన్న పిల్లలతో నడి రోడ్డుపై పడిగాపులు కాస్తున్నారు ప్రయాణికులు.మీ డబ్బులు మీకు ఇస్తాము వెళ్ళండి అని నిర్లక్ష్యపు సుమాధానం చెబుతోంది ఎలిగన్స్ ట్రావెల్స్ యాజమాన్యం. అందులో ఓ మహిళ 11 గంటలకు ఉద్యోగం కోసం సర్టిఫికెట్లు అందజేయాల్సి ఉంది. ఇప్పుడు నా పరిస్థితి ఏమిటి అని ఆందోళన చెందుతోంది మహిళ. దిక్కుతోచని స్థితిలో వీరవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు ప్రయాణికులు. ఈ ఘటనా స్థలానికి చేరుకున్న వీరవల్లి పోలీసులు%ొ%. డ్రైవర్, క్లినర్ లను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# కష్టకాలంలో టీడీపీకి షాక్ ఇచ్చిన మాజీమంత్రి: సొంతగూటికి ప్రయత్నం...రెడ్ సిగ్నల్ ఇచ్చిన నారా లోకేశ్



అమరావతి : ప్రకాశం జిల్లాలో ఆయనో ప్రముఖ వ్యాపారవేత్త. వ్యాపార వేత్త మాత్రమే కాదు ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీలో చేరిన సదరు నేత అనేక పదవులు చేపట్టారు. అంతేకాదు 2024 ఎన్నికల్లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికై చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. మంత్రిగా ఓ వెలుగు వెలుగొందారు. 2019 ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసి ఘోరంగా ఓటమి పాలయ్యారు. అనంతరం అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే వచ్చే ఎన్నికల్లో వైసీపీలో టికెట్ దక్కకపోవడంత సదరు మాజీమంత్రి వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. నేడో రేపో సొంతగూటికి అంటే టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఆ మాజీమంత్రి ఎవరో కాదు శిద్ధా రాఘవరావు. మాజీమంత్రి శిద్ధా రాఘవరావు తన కుమారుడు సుధీర్ టీడీపీలో చేరికన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది.

**సొంతగూటికి మాజీమంత్రి :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికలకు సమయం దగ్గరయ్యే కొద్దీ రాజకీయం కాస్తా రంజుగా మారుతోంది. ఇంకా జంపింగ్ జపాంగ్‌ల వ్యవహారం జరుగుతూనే ఉంది. ముఖ్యంగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించి భంగపడిన నాయకులు అటు టీడీపీ ఇటు కాంగ్రెస్ మరోవైపు బీజేపీలలోకి జంప్ అవుతున్న సంగతి తెలిసిందే. టికెట్ ఆశించి భంగపడిన నాయకులు వరుసగా రాజీనామాలు చేసుకుని ఇతర పార్టీలలో బెర్త్ కన్ఫామ్ చేసుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో కీలక నేత వైసీపీకి రాజీనామా చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేత, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సొంతగూటికి చేరాలని ఇప్పటికే ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**టికెట్ విషయంలో భంగపాటు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న మాజీమంత్రి శిద్ధా రాఘరావు కుటుంబానికి వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఒక్క టికెట్ కూడా కేటాయించలేదు. 2024 ఎన్నికల్లో దర్శి స్థానాన్ని ఆశించారు. తనకు గానీ లేదా తన కుమారుడు సుధీర్‌కు దర్శి టికెట్ ఇస్తారని ఆశించి భంగపడ్డారు. అంతేకాదు వైసీపీ అధిష్టానం నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో సందిగ్ధంలో ఉన్నారు. ఈ క్రమంలో అనుచరులు, అభిమానులు వైసీపీ వీడాలని ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో శిద్ధా రాఘవరావు చర్చలకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండాల్సింది పోయి వైసీపీలో చేరారని... ఇప్పుడు అధికారం ఉందని చేరితే ఎలా అని నారా లోకేశ్ ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీమంత్రి శిద్ధా రాఘవరావు ఆయన తనయుడు సుధీర్ చేరికకు నారా లోకేశ్ రెడ్ జెండా ఎత్తినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన చేరికకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ మాజీమంత్రి శిద్ధా రాఘవరావు మాత్రం టీడీపీలో చేరేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**రాజకీయ నేపథ్యం :** మాజీమంత్రి శిద్ధా రాఘవరావు ప్రకాశం జిల్లాలో ప్రముఖ వ్యాపారవేత్తగా పేర్గాంచారు. అనేక సేవా కార్యక్రమాలు అనంతరం పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. 1999లో తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీలో పలు కీలక పదవులు చేపట్టారు. 2007లో టీడీపీ ఎమ్మెల్సీగా గెలుపొందారు. అనంతరం 2006లో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా నియమితులయ్యారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా వ్యవహరించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో దర్శి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. దీంతో ఆయనకు చంద్రబాబు నాయుడు మంత్రి పదవి కట్టబెట్టాడు. అటవీ శాఖ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా శిద్ధా రాఘవరావు పనిచేశారు. 2019 ఎన్నికల్లో దర్శి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం రాజకీయ పరిణామా నేపథ్యంలో ఆయన టీడీపీ వీడి వైసీపీలో చేరారు. 2024 ఎన్నికల ముందు నుంచి టీడీపీలో చేరేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. గత ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోయిన నేపథ్యంలో టీడీపీలో చేరే అంశంపై మరింత ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.

# ఆగస్టు 15 నుంచి ఏపీ ప్రజలకు పండగే- మూడు పథకాలు అమలుకు ప్రభుత్వం కసరత్తు




అమరావతి : పింఛన్లు పెంపు, మెగా డీఎస్సీ , ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు సహా పలు హామీలు నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం...మరో మూడు కీలక ఎన్నికల హామీలు అమలు దిశగా అడుగులు వేస్తోంది.పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అదే రోజు నుంచి అందుబాటులోకి తీసుకురానున్నారు

### పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అత్యంత ఆదరణ పొందిన అన్నక్యాంటీన్లు జగన్ మూతవేశారు. ఐదురూపాయలకే పేదల ఆకలి తీర్చే ఈ క్యాంటీన్లను మళ్లీ పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణసౌకర్యాన్ని సైతం మహిళలకు కల్పిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. శిథిలావస్థకు చేరిన క్యాంటీన్ భవనాలను తిరిగి పునరుద్ధరిస్తున్నారు. ఇప్పటికే 183 అన్నక్యాంటీన్లు అందుబాటులోకి తెచ్చేందుకు స్థానిక పురపాలకశాఖకు అప్పగించారు. దాదాపు 20 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. మరోవైపు అన్నక్యాంటీన్లకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్ పరికరాల కొనుగోలు కోసం మరో 7 కోట్ల రూపాయలు అందజేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్మాణ దశలో ఆగిపోయిన మరో 20 అన్నక్యాంటీన్ భవనాలు నిర్మాణాలు పూర్తి చేసేందుకు 65 కోట్ల రూపాయలు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది.

### దాతల సహకారం

ఈసారి అన్నక్యాంటీన్ల నిర్వహణలో ప్రజలను సైతం భాగస్వామ్యం చేయనున్నారు. గతంలో ప్రభుత్వం ఐదురూపాయలకే టిఫిన్, భోజనం అందించగా...ఈసారి ప్రజలను సైతం ఇందులో మమేకం చేయనున్నారు. వాస్తవానికి ఇప్పటికే చాలచోట్ల అన్నక్యాంటీన్లను తెలుగుదేశంఆధ్వర్యంలో ప్రారంభించి నిరంతరం భోజనం అందిస్తున్నారు. దాతల సహకారంతో ఈ క్యాంటీన్లు సొంతంగా నడుపుతున్నారు. పెళ్లిరోజులు, పుట్టినరోజులు లేదా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎవరైనా ఆరోజు ఆహారం అందించేందుకు సాయం చేస్తే వారి పేరిట భోజనాలు పెడుతున్నారు. ఇక మీదట కూడా దీన్ని కొనసాగించనున్నారు. ఎవరైనా ముందుకు వచ్చి వారు సూచించిన వారి పేరిట భోజనం పెట్టాలని కోరితే....అందుకు తగ్గ రుసుము తీసుకుని ఆ రోజు వారి పేరిట భోజనం అందించనున్నారు. అదేరోజు క్యాంటీన్ ఆవరణలో దాతల పేర్లు ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతమందికి భోజనం పెడితే ఎంత ఖర్చు అవుతుందనే వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు. అలాగే విరాళాలు సైతం సేకరించే పనిలో ఉన్నారు. అన్నక్యాంటీన్ పేరిట ట్రస్టు (%ూఅఖు ఋఅవవఅ ఎతీబర్%)ఏర్పాటు చేసి దీనిద్వారా నిధులు సమీకరించనున్నారు. ఇటు దాతల సహకారం, అటు ప్రభుత్వ నిధులతో అన్న క్యాంటీన్లు గతం కన్నా మిన్నగా నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది.

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలకహామీ మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం. దీన్ని సైతం ఆగస్టు 15న ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీకి వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయనుంది.ఆధార్ కార్డు ఆధారంగా రాష్ట్రంలో ఉన్న మహిళల అందరికీ ఈ అవకాశం కల్పించేందుకు చకచకా ఏర్పాట్లు సాగిపోతున్నాయి. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణలో ఈ పథకం పనితీరును పరిశీలించిన అధికారులు అక్కడి ఇబ్బందులు, సాంకేతిక అంశాలు, నిర్వహణ భారంత తదితర అంశాలపై ఓ అవగాహనకు వచ్చారు. అక్కడి కన్నా మెరుగ్గా ఇక్కడ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

### అందిరికీ ఆరోగ్య బీమా

ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన మరో కీలక హామీని సైతం అమలు చేసేందుకు ఏపీ సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రతి కుటుంబానికి 25లక్షల ఆరోగ్య బీమా కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కేంద్రం ఇప్పటికే ఆయూష్మాన్ భారత్ పేరిట 5 లక్షల ఇన్సెన్స్ అందిస్తుండగా...దీన్ని పది లక్షలకు పెంచనుంది. దీనికి అదనంగా 15 లక్షలు కలిపి ప్రజలకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 15 లక్షలకు అవసరమైన రాష్ట్రవాటాను ప్రభుత్వం అందించనుంది.

# బీజేపీ నేత మాధవీలతకు షాక్.. ఆమె ఆస్పత్రికి హైకోర్టు నోటీసులు!



న్యూఢిల్లీ:బీజేపీ నేత మాధవీలతకు హైకోర్టు షాక్ ఇచ్చింది. మాధవీలతకు చెందిన విరించి హాస్పిటల్‌కు హైకోర్టు నోటీసులిచ్చింది.ఆస్పత్రిలోని వ్యర్థాలను నివాస ప్రాంతాల్లో గుంత తీసి అందులో పూడ్చుతున్నారనే అభియోగాల కేసులో హైదరాబాద్ ప్రేమ్ నగర్‌లోని విరించి హాస్పిటల్?కు నోటీసులు ఇచ్చింది. విరించి హాస్పిటల్?కు వ్యతిరేకంగా ఖైరతాబాద్?కు చెందిన రిజ్వాన్ ఖాన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈరోజు ఈ పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం చర్యలకు ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ కోరగా, ప్రభుత్వ వాదనల తర్వాతే ఈ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపింది.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాధవీలత తెలంగాణ రాజకీయాలతో పాటు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. దీనికి ప్రధాన కారణం ఎంఐఎం కంచుకోటగా ఉన్న హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఒవైసీపై ఆమె పోటీ చేయడమే. బీజేపీ అభ్యర్థిగా ఎంపీ ఎన్నికల బరిలోకి దిగిన మాధవీలత ఒవైసీకి గట్టి పోటీ ఇచ్చింది. పాతబస్తీ వంటి ప్రాంతాల్లో దొంగ ఓట్ల నియంత్రణ విషయంలో ఆమె కీలకంగా వ్యవరించింది. ఆమె దూకుడును చూసి ప్రభుత్వం సెక్యూరిటీని ఇచ్చింది. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పై విమర్శల దాడి చేసి ప్రజలను తనవైపుకు తిప్పుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మాధవీలత పోటీతో ఒవైసీకి ఈసారి మెజారిటీ తగ్గింది.

# 7 కి.మీ.లు.. 6 స్టేషన్లతో ఎల్బీనగర్-హయత్‌నగర్ మెట్రో

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో మెట్రో రైలు రెండో దశకు రంగం సిద్ధం అవుతోంది. రెండో దశలో ప్రతిపాదిత ఎల్బీనగర్–హయత్‌నగర్ మార్గంలో 6 స్టేషన్లు రాబోతున్నాయి. దాదాపు 7 కిలోమీటర్ల దూరం ఉండనున్న ఈ మార్గంలో సగటున కిలోమీటరుకు కాస్త అటు ఇటుగా ఒక స్టేషన్‌ను ప్రతిపాదించారు. రహదారికి ఎటువైపు ఉన్నా మెట్రో స్టేషన్‌కు సులువుగా చేరుకునేందుకు వీలుగా వాటి స్థానాలను సర్దుబాటు చేస్తున్నారు. ఈ మేరకు సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) రూపకల్పనకు జాతీయ రహదారుల సంస్థతో కలిసి మెట్రోరైలు అధికారులు తుదిరూపు ఇచ్చారు.మెట్రోరైలు రెండోదశలో వేర్వేరు మార్గాల్లో 70 కి.మీ. నిర్మాణాన్ని ప్రతిపాదించగా.. డీపీఆర్ పనులు జరుగుతున్నాయి. ఇందులో ఎల్బీనగర్–హయత్‌నగర్ మార్గం ఒకటి. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు ఉన్న కారిడార్–1కి పొడిగింపు ఇది. ఈ మార్గంలో చింతల్‌కుంట వద్ద ఒక స్టేషన్ రానుంది. మిగతా 5 స్టేషన్లు ఎక్కడెక్కడ అనే వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది. చింతల్‌కుంట నుంచి హయత్‌నగర్ మధ్య జాతీయ రహదారుల సంస్థ ఫ్లైఓవర్లు నిర్మిస్తోంది. ఈ కారణంగా ఎడమవైపు సర్వీస్ రోడ్డులో మెట్రోరైలు మార్గం రానుందని మెట్రో అధికారులు తెలిపారు.

# టీడీపీలో చేరనున్న ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు వీరే!



అమరావతి : ఇటీవలి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమిని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. వై నాట్ 175 అని చివరకు ప్రతిపక్ష హోదాను కూడా దక్కించుకోలేని స్థితికి ఆ పార్టీ పతనమైంది.కేవలం 11 ఎమ్మెల్యే స్థానాలనే గెలుచుకుంది.ఈ నేపథ్యంలో ఇటీవల వైసీపీ అధినేత పార్టీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. మనకు శాసనసభలో మెజారిటీ లేదని... శాసనమండలిలో మెజారిటీ ఉంది కాబట్టి ప్రభుత్వ విధానాలపై గట్టిగా పోరాడాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీలదే ఇప్పుడు కీలక పాత్ర అని చెప్పారు.ప్రస్తుతం శాసనమండలిలో వైసీపీకి 30 మంది, టీడీపీకి 9, జనసేనకు 1, పీడీఎఫ్ కు 2, ఇండిపెండెంట్లు 4, నామినేటెడ్ అయిన సభ్యులు 8 మంది ఉన్నారు. మరో నాలుగు స్థానాలు ఖాళీగా ఉన్నాయి.ఈ నేపథ్యంలో కొందరు వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీ మారడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. ముఖ్యంగా రాయలసీమలోనే ఐదుగురు ఎమ్మెల్సీలు ఈ బాటలో ఉన్నారని అంటున్నారు. వైఎస్సార్ జిల్లా రాయచోటికి చెందిన జకియా ఖానం, అలాగే మైనార్టీ వర్గానికే చెందిన మరో ఇద్దరు ఎమ్మెల్సీలతోపాటు, ఉపాధ్యాయ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికయిన మరో ఇద్దరు టీడీపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ గా ఉన్న జకియా ఖానం పార్టీ మారతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. ఆమె ఇప్పటికే కర్నూలు జిల్లాకు చెందిన మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. టీడీపీలో చేరడానికి ఆమె ఆసక్తి చూపినట్టు తెలుస్తోంది.రాయచోటికి చెందిన తమను రాజకీయంగా ఎదగనీయకుండా వైసీపీలో కొందరు నేతలు కుట్రపన్నారని జకియా ఖానం ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. వైసీపీ ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీలకు ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదని.. కేవలం తమను ఉత్సవ విగ్రహాల మాదిరిగానే చూశారని ఆమె బాధపడినట్టు తెలుస్తోంది.అలాగే పార్టీ మారాలనుకుంటున్న ఎమ్మెల్సీలు కూడా ఇదే భావనతో ఉన్నట్టు తెలుస్తోంది. ఐదేళ్లలో ఏనాడు వైసీపీ అధినేత జగన్ తమతో భేటీ కాలేదని.. ఇప్పుడు ఎన్నికల్లో ఓడిపోగానే తమను పిలిచి.. ప్రభుత్వం పోరాటం చేయాలంటున్నారని మరికొందరి ఎమ్మెల్సీలు మండిపడుతున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలో రాయలసీమకు చెందిన ఐదుగురు ఎమ్మెల్సీలు టీడీపీలో చేరడానికి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. కాగా అవినీతి, అక్రమాలకు పాల్పడినవారు, వివాదాస్పదులైన నేతలు, అసభ్యంగా మాట్లాడుతూ బూతులు తిట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలో చేర్చుకోవద్దని ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎలాంటి వివాదాలు లేనివారు, సౌమ్యులు అయితేనే టీడీపీలో చేర్చుకోవడానికి చంద్రబాబు మొగ్గుచూపుతున్నారని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో పార్టీలో చేరాలనుకుంటున్న వైసీపీ నేతలకు టీడీపీ నేతలు ఇదే విషయాన్ని చెబుతున్నారు. పార్టీలో చేరికకు చంద్రబాబు, నారా లోకేశ్ ఒప్పుకుంటేనే అని మెలికపెడుతున్నారని తెలుస్తోంది.

# సికింద్రాబాద్ నుంచి తొలి 'వందే స్లీపర్'.. ఏ రూట్‌లోనో తెల్సా.. ముహూర్తం ఫిక్స్!



అమరావతి : ప్రస్తుతం దేశమంతా వందేభారత్ సర్వీసులకు విపరీతమైన ఆదరణ లభిస్తోంది. దీంతో ఇండియన్ రైల్వేస్.. వచ్చే నెల నుంచి వందేభారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించేందుకు కసరత్తు చేస్తోంది.ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్ నుంచి తొలి వందేభారత్ స్లీపర్ రైలు పరుగులుపెట్టే అవకాశం ఉందట. ఈ రైలు సికింద్రాబాద్ టూ ముంబై నగరాల మధ్య నడుస్తుందని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎంకి సూచించారు. ఈ మేరకు ఆయన రైల్వే బోర్డుకు ప్రతిపాదన పంపించారని తెలిసింది. అటు సికింద్రాబాద్–పూణే మధ్య నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ స్థానంలో వందేభారత్(సిట్టింగ్) రైలు రానున్నట్టు తెలుస్తోంది.మరోవైపు ప్రస్తుతం కాచిగూడ–బెంగళూరు మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు విపరీతంగా డిమాండ్ పెరిగింది. దీంతో ఆ రైలుకు 8 బదులుగా 16 కోచ్‌లకు పెంచాలన్న డిమాండ్‌ను దక్షిణ మధ్య రైల్వే పరిశీలిస్తోంది. అటు తిరుపతి–నిజామాబాద్ మధ్య నడుస్తోన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్.. ఇకపై బోధన్ వరకు వెళ్లనుంది. అంతేకాకుండా సికింద్రాబాద్–రాజ్‌కోట్ మధ్య రాకపోకలు సాగిస్తోన్న రాజ్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌ను కచ్ జిల్లా వరకు పొడిగించాలని.. ఆ ప్రాంత వాసులు కోరగా.. దక్షిణ మధ్య రైల్వే జీఎం ఈ ప్రతిపాదనపై కూడా పరిశీలన జరుగుతోందని వివరించారు.

# జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలకు కొత్త రూల్ పెట్టిన పవన్ కళ్యాణ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రగతి, మానవ వనరుల అభివృద్ధి, టూరిజం లాంటి ప్రధాన అంశాలను పార్లమెంటు సమావేశాల్లో చర్చకు వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.ఈ నెల 22 నుంచి పార్లమెంటు సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జనసేన పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌తో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. రానున్న పార్లమెంటు సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ఇద్దరు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, మెడికల్ టూరిజంలపై దృష్టి పెట్టాలని, ఇటువంటి ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అనుకూలమో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సత్వర ఉద్యోగ అవకాశాలు పెరిగే టూరిజం, సర్వీస్ రంగాలపై దృష్టి సారిస్తూ ఇవి రాష్ట్రంలో అమలయ్యే విధంగా కేంద్రంలోని మంత్రులతో మాట్లాడాలన్నారు.సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో పరిశోధనలపై బాగా దృష్టి సారిస్తే మెరికల్లాంటి యువ శాస్త్రవేత్తలు బయటకి వస్తారన్న పవన్ కళ్యాణ్... కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అవకాశాలు, మార్గాలు లేక యువత పరిశోధనా రంగం వైపు రాలేకపోతున్నారని చెప్పారు. మనం సరైన దిశగా వారికి అవకాశాలు కల్పిస్తే స్వల్ప ఖర్చుతో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తాయన్నారు. అదే విధంగా గ్రామీణాభివృద్ధి, గ్రామాల్లో రోడ్లు, తాగునీరు అందించడానికి కేంద్రం నుంచి ఇతోధికంగా నిధులు రాబట్టాలని జనసేన ఎంపీలకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

### సమష్టి విజయం ప్రతిబింబించాలి...

ఎన్నో కష్టనష్టాలకోర్చి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసుకుని సమష్టిగా ఈ ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ ఎంపీలతో ప్రస్తావించారు. అదే సమష్టి భావన, కృషి ప్రతి విషయంలోనూ ప్రతిబింబించాలని సూచించారు. ఏదైనా ఒక పథకం సాధించినప్పుడు అది వ్యక్తిగతంగా కాకుండా ఎన్డీఏ కూటమి పక్షాన, జనసేన పక్షాన సాధించుకున్నట్టు చెప్పడం మనలోని సమష్టితత్వాన్ని వెల్లడిస్తుందన్నారు. వ్యక్తులకు రావాల్సిన పేరు ప్రతిష్టలకు సంబంధించి తాను సందర్భోచితంగా ప్రతిస్పందిస్తానని తెలిపారు. జనసేన నుంచి లోక్ సభలో స్థానం పొందిన ఇద్దరూ పార్టీ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.ఇద్దరు ఎంపీలు, తనతో సహా 21 మంది ఎమ్మెల్యేలు నెలలో ఒకరోజు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఒక పూట తమ నియోజకవర్గాల నుంచి వచ్చేవారికి, మరోపూట అన్ని ప్రాంతాల నుంచి వచ్చేవారిని కలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ నిబంధనను తక్షణం ప్రతి ఒక్కరూ అమలు చేయాలని కోరారు.

### కూరగాయల గుచ్ఛం బహూకరణ...

కాగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో భేటీ సందర్భంగా ఎంపీలిద్దరూ కూరగాయల గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తనను కలిసేందుకు వచ్చేవారు కళ్లకు ఇంపుగా కనిపించేవి, కనులకు నిండుగా కనబడేవి తేవొద్దని సూచించారు. ఇలా పది మందికి కడుపు నింపేవి తీసుకొస్తే బాగుంటుందన్నారు. ఎంపీలు ఇచ్చిన కూరగాయల బొకే ఆనందానికి గురిచేసిందని తెలిపారు. వారి స్ఫూర్తిని మిగతా వారు కూడా కొనసాగించాలన్నారు. 'పూల బొకేలతో డబ్బు వృథా చేయొద్దు. విగ్రహాల కోసం ఇబ్బందిపడొద్దు. శాలువాలు అసలే తేవద్దు. వాటికి వెచ్చించే మొత్తంతో కష్టాల్లో ఉన్న ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి.

# HAL's strategic move: To export SU-30 fighter jets soon

India is poised to make a significant mark on the global defence landscape with ongoing discussions between state-owned Hindustan Aeronautics (HAL) and various global defence forces regarding the production and export of the Sukhoi Su-30 fighter jets.This development signifies a major leap in India's aerospace capabilities and reflects the nation's growing prowess in defence manufacturing.Strategic Collaborations and AgreementsSources within the defence and security establishment have confirmed to FinancialExpress.com, "HAL is in active talks to build these fighter jets at its Nashik facility. Russia, the original manufacturer of the Sukhoi jets, has agreed to support this production effort, reinforcing the strategic partnership between the two countries.""This collaboration underscores a broader agreement between India and Russia to encourage joint manufacturing and technology transfer, as highlighted during Prime Minister Narendra Modi's recent visit to Moscow," they explained.Both nations have committed to fostering joint ventures for the maintenance and production of Russian-origin defence equipment under the Make-in-India program. This initiative aims to meet the needs of the Indian Armed Forces and facilitate subsequent exports to friendly third countries, marking a significant milestone in India's defence export strategy.

Enhancing the Su-30MKI Fleet

HAL's Nashik division has already demonstrated its capability by overhauling the Sukhoi-30MKI fighter jets. Recently, the defence secretary handed over the 100th overhauled Su-30MKI to the Indian Air Force (IAF), lauding HAL's efforts in establishing a robust Repair and Overhaul (ROH) facility. Despite supply chain challenges caused by the current geopolitical situation, HAL's Nashik division has achieved a peak overhaul capacity of 20 Sukhoi-30MKI aircraft per year.The establishment of the ROH facility in 2014 was a pioneering move, making it the first of its kind globally. HAL has mastered ROH technology with invaluable support from the IAF, regulatory bodies, and private industries, positioning itself as a key player



in the aerospace sector.


Upgrading the Su-30MKI Fleet

In a significant boost to India's defence capabilities, HAL, with support from the Defence Research and Development Organisation (DRDO), will undertake a Rs 60,000 crore upgrade of the Su-30MKI fighter jet fleet. Approved by the defence ministry, this project aims to enhance the aircraft's capabilities with new radars, mission control systems, electronic warfare capabilities, and integration of advanced weapon systems.Earlier this year, HAL Chairman and Managing Director CB Ananthakrishnan confirmed substantial private sector involvement in this project, positioning HAL as the lead integrator. The upgrade project is divided into two phases: the first focusing on installing new avionics and radars, and the second on flight control systems. Indigenous systems will replace several Russian-origin components, reflecting India's push towards self-reliance in defence manufacturing.Key upgrades include a new indigenous radar system to enhance target detection and engagement capabilities, addressing previous concerns about radar performance. Additionally, the aircraft will be equipped with a new electronic warfare system to counter incoming threats and disrupt enemy communication, alongside indigenous infrared search and track systems to significantly improve air-to-air and air-to-ground targeting capabilities.

Expanding Market Reach

With over 600 Su-27/30 type aircraft manufactured globally, HAL's strategic move to export these upgraded jets presents significant market opportunities. Countries like Vietnam, Malaysia, Indonesia, and Algeria are potential buyers, keen to bolster their air force capabilities with the proven performance of the Su-30MKI.

# India's population to peak in 2062: UN Population report 2024



India, which pipped China to become the most populated country in 2023, is likely to witness its population peak in 2062 at 1.701 billion, according to United Nations World Population Prospects report released on Thursday.The global organisation noted that countries with demographic dividend need to move faster to capitalise on the opportunity."In about 100 countries or areas, the working-age population (between 20 and 64 years) will grow through 2054, offering a window of opportunity known as the demographic dividend. To capitalise on this opportunity, countries must invest in education, health, and infrastructure, and implement reforms to create jobs and improve government efficiency," it noted.The global population is expected to peak around mid-2080s with 10.3 billion compared with 8.2 billion in 2024."The size of the world's population in 2100 is now expected to be six percent lower-or 700 million fewer-than anticipated a decade ago," UN said."By the late 2070s, the global population aged 65 and older is projected to reach 2.2 billion, exceeding the number of children under 18," it further added.According to the report, one in four people live in a country whose population has peaked.While 63 countries witnessed their population peak until 2024, another 48 are likely to witness the peaks between now and 2054."In the remaining 126 countries, including India, Indonesia, Nigeria, Pakistan and the United States of America, the population is expected to increase through 2054 and, potentially, to peak in the second half of the century or later," it said.The report highlighted that global life expectancy was on the rise again in 2024, reaching 73.3 years, after it declined to 70.9 years during the pandemic.

# India's electric vehicle revolution is seeing its thunder stolen by an unlikely suspect

That electric future may still be buffering. As if falling sales were not enough, electric vehicles (EV) in India are now seeing their thunder being stolen smoothly by alternative modes ranging from hybrid to even compressed natural gas (CNG).Ever since the expiry of FAME 2, the incentive-based scheme government had for electric vehicles (primarily two-wheelers), on March 31, sales have been down in the dumps. This, despite having a stop-gap measure in place. While EV sales grew from just around one per cent post-Covid to above 6 per cent last year, they are nowhere close to, say, China's 37 per cent or Europe's 24 per cent.If that wasn't enough, it seems that for Indians the journey of giving up the traditional ICE engine does not automatically lead to adopting an electric car or two-wheeler. Of particular interest has been hybrid vehicles that are surprisingly going up the popularity charts. Hybrids are usually vehicles that have more than one mode of engine, usually a traditional internal combustion engine (ICE) as well as an electric motor, and the driver can switch between the two depending on the driving requirements.For example, hybrid vehicles have been outselling pure EVs since the end of 2023. And that's quite an achievement considering that hybrids cost more and are taxed at a much higher rate than electric vehicles. The options, too, are limited, with barely five or so cars available from the likes of Honda, Maruti Suzuki and Toyota (Suzuki and Toyota anyway have a tie-up whereby the same car is marketed with different branding).Estimates are that hybrid sales could go up as much as nearly 40 per cnt this year (albeit on a low base) and capture more than 2 per cent of the overall auto market, even as EVs could actually see a decline of 0.2 per cent.This could only grow higher if other Indian states follow the example of Uttar Pradesh which, earlier this week, waived off registration cost for hybrid vehicles in the state.Two strong factors work in favour of hybrid vehicles, particularly cars, in India. One is the fact that the Japanese motor companies, conventionally not comfortable with EV technology where they are laggards behind bete noire China (and business rival Korea), have been lobbying incessantly for modes like hybrids, CNG etc."In India, most of the electricity is made from thermal power, which is actually quite polluting," Shashank Srivastava, senior executive officer of Maruti Suzuki had told THE WEEK last year. In fact, the auto giant's argument has always been that EVs are not the only route to achieve



zero carbon emission norms, but it could also be cleaner fuels like CNG or biofuel."It will be tech agnostic," Srivastava had said then, "Which means, as long as you achieve those emission targets by deploying any technology, whether it is EVs or hydrogen, it works."The other has been that the chicken-and-egg situation still persists - lack of widespread charging infra means 'range anxiety' is still a thing, while the many hours it takes to charge even a two or three wheeler, has been a dampener. And as the expiry of FAME incentives and the subsequent plummeting of sales show, EVs still need the prop-up of discounts (FAME 3 is likely to be announced soon).But even as it comes, there is a new contender on the horizon - CNG bikes. While Bajaj launched the world's first CNG bike last week, the Freedom 125, reports indicate TVS could be the next.

# Missing 9-year-old girl in Andhra Pradesh gangraped by 3 juveniles; pushed into canal

Two of the accused are 15 years old, while the other one is 12 years old, the official saidA nine-year-old girl was allegedly gang raped and pushed into a canal by three minor boys, said a police official on July 11.Nandyal district superintendent of police K Raghuveera Reddy said the girl, who was playing in a park on Sunday, was gang raped by the boys and then pushed into Mucchumarri Lift Irrigation canal.Two of the accused are 15 years old, while the other one is 12 years old, the official said.Police received a missing complaint from the girl's parents, prompting them to launch a search for her but are yet to find her body.According



to the SP, a National Disaster Response Force (NDRF) team arrived on July 11 to search for the body.The district administration has fast-tracked the efforts to trace the body of the minor girl, who was allegedly gang raped. Upon interrogation by the police, the three boys confessed to the crime and also admitted to have dumped the body in the water body.Though the body remained untraceable initially, the police grilled the boys once again, who then confirmed to have disposed of the body in the canal, forcing the police department to search deeper in the canal.Meanwhile, Nandyal Member of Parliament Byreddy Shabari, accompanied by Collector G. Rajakumari and Superintendent of Police K. Raghuveer Reddy, reached the village of the victim and found out more details from her family. Ms. Shabari also consoled the family and ensured justice to them.

# But CM Cannot Walk Out Of Jail!



It is known that Delhi Chief Minister Arvind Kejriwal was arrested and sent to jail in the Delhi Liquor scam. With this he became the first serving Chief Minister to get arrested in the country.In the latest charge sheet the ED said that Arvind Kejriwal is the key conspirator in the case.The Chief Minister faced a big relief as he was granted an interim relief. The Supreme Court gave him interim bail in the case. Having given him the bail the bench referred Kejriwal's petition challenging his arrest to a larger bench.Getting an interim bail did not give a total relief to the Chief Minister as he cannot walk out of the jail. If he has to walk out he should get bail in another case.The Chief Minister was arrested by both ED and CBI. When he was in ED custody the CBI officials arrested him.He had a half success in securing an interim bail in the ED arrest and he has one more to go. If he can get a bail in CBI case as well then he can walk out freely.Earlier he was granted bail ahead of the elections. He campaigned for the party largely.However his party lost all the seven seats.No matter what his AAP Party is welcoming the court verdict. Reacting to the bail his party said that the Chief Minister would walk out of the jail soon.AAP has been alleging that the case is a politically fabricated one and the Chief Minister was arrested ahead of the elections. Earlier KCR's daughter Kavitha was also arrested who is in the same Ti

# AP High Court Gives Shock to AP Govt!




Amaravati: Andhra Pradesh high court on Thursday issued notices to Andhra Pradesh Capital Region Development Authority (APCRDA) Commissioner Katmaneni Bhaskar and Mangalagiri Tadepalli Municipal Corporation (MTMC) Commissioner Nirmal Kumar in contempt of court case.YSRCPhad filed a writ petition in the high court following the action of CRDA and MTMC authorities on the under-construction party at Tadepalli in Guntur district. The party had prayed to the court to issue suitable orders to state government, CRDA and MTMC against the building structure until the completion of hearing.The high court issued the notices to the authorities as they went ahead with the demolition activity despite a court's directive against it. The CRDA and MTMC authorities demolished the building structure claiming it was an "illegal" construction. The authorities carried out the demolition exercise in the early hours of June 22 without serving a prior notice to the party's leadership.

# Old Video Shows IAS Officer Puja Khedkar's Mother Waving Gun At Farmers

An old video showing trainee IAS officer Puja Khedkar's mother threatening a group of men with a gun in her hand has surfaced online, adding to the troubles of the junior officer caught in the middle of a massive controversy.The 2023 batch officer is accused of posing as an OBC non-creamy layer candidate in her UPSC candidature and also claimed she was visually and mentally disabled but refused to take tests to corroborate her claims.It is alleged that Puja's father Dilip Khedkar, a retired IAS officer, amassed property worth crores of rupees and bought land at several locations including 25 acres in Mulshi taluka of Pune district.But locals allege that the family also tried to occupy the land of neighbouring farmers. When the farmers opposed this, Ms Khedkar's mother Manorama Khedkar reached the property with her security guards.In a two-minute video recorded



by one of the locals, Manorama Khedkar can be seen yelling at a man with a pocket pistol in her hand. She walks up to him and waves the gun in his face before concealing it in her hand when she sees the camera. "Show me the satbara (land documents). The land documents have my name," she warns the man in Marathi. He replies that his name is on the land document and the case is in court. She then asks to see the court order and warns the man not to "teach me the rules".Farmers also allege that they tried to file a complaint at Pune's Paud Police Station in Pune against the family but were turned away.In exclusively accessed documents, NDTV found that according to a "statement of immovable property for the year 2023", Puja Khedkar owns five plots of land and two apartments across Maharashtra valued at a staggering Rs 22 crore.She also owns two apartments in Ahmednagar and Pune worth Rs 45 lakh and Rs 75 lakh respectively.The junior officer is facing serious charges of "abuse of power". It is alleged that she was using a red beacon, VIP number plates, and a Government of Maharashtra" sticker on her private vehicle, an Audi sedan.She was also using Additional Collector Ajay More's office while he was away and reportedly removed office furniture and even demanded letterheads.

# Why Arvind Kejriwal Will Remain In Tihar Jail Despite SC Interim Bail



New Delhi: The Supreme Court on Friday granted Delhi Chief Minister Arvind Kejriwal an interim bail in the liquor policy case. However, the Delhi CM would not be coming out of Tihar jail anytime soon as he is in the judicial custody of the CBI. The apex court has referred the plea challenging Kejriwal's arrest to a larger bench.The bench comprising Justice Dipankar Datta had reserved its verdict on Arvind Kejriwal's plea on May 17.On the Supreme Court granting interim bail to Kejriwal, his lawyer Rishikesh Kumar said, "The Supreme Court has granted him interim bail and the issue of section 19 and necessity of arrest has been referred to a larger bench. CM Kejriwal will remain in custody as his bail in the CBI case is still pending. This is a big victory..."The apex court had asked the probe agency to furnish further evidence against the Delhi CM in the excise policy case. "We want to see the statements of witnesses recorded after Manish Sisodia's arrest, after the delivery of the judgment denying bail to him, and before Kejriwal's arrest," the SC had stated.Additional Solicitor General, S V Raju, had claimed that there was more evidence against Kejriwal which included WhatsApp chats regarding Hawala transactions. The SC bench also asked the ED if it had mentioned the "ground of arrest" to Kejriwal, to which the probe agency replied, "The probe agency is not supposed to share everything with the accused."The bench argued that if the ground for arrest is not stated how will the defendant challenge the charges levied against him?"How will you not give reasons to believe? How will he challenge those reasons?" the bench said. The ED in its chargesheet alleged that Kejriwal was involved with the "South Group" which had benefitted from the now-scrapped liquor policy. The central probe agency further alleged that Kejriwal's AAP received a kickback of Rs 100 crore for "providing undue benefits to private entities by way of formulating and putting in use a tailor-made liquor policy". On March 21, the Delhi Chief Minister was arrested by the Enforcement Directorate (ED) for his alleged involvement in a money laundering case. The arrest relates to allegations of a criminal conspiracy to manipulate liquor policies for the benefit of liquor sellers.

# The Only Indian State That Doesn't Have A Capital

There is one state in India that is operating without a capital city - and that is Andhra Pradesh.This unique situation stems from a series of political and administrative decisions following the bifurcation of Andhra Pradesh in 2014, which created the new state of Telangana.Hyderabad was announced as the common capital of Telangana and Andhra Pradesh for a period of 10 years. But the political leadership chose to move away soon after bifurcation to operate out of a temporary set-up at Velagapudi, till their capital was built.The deadline for sharing Hyderabad as capital also ended on June 2, 2024, and since then, Andhra Pradesh has been left without that either.A state capital is crucial as it serves as the administrative hub, housing the primary government institutions such as the legislature, executive offices and judiciary. This centralisation of governance facilitates efficient administration, policy-making and public service delivery. It also acts as a focal point for political, cultural and economic activities. Moreover, the capital often symbolises the state's identity and heritage, playing a vital role



in its historical and cultural narrative.

**What about Amaravathi?**

Situated in Guntur district at the heart of the state, on the bank of River Krishna, Amaravathi was named Andhra Pradesh's capital after the state's bifurcation by Chandrababu Naidu, who was then the chief minister.He estimated in 2015 that Rs 51,000 crore will be needed to build a "world class futuristic and smart capital" for Andhra Pradesh. Mr Naidu acquired 33,000 acres of land from farmers and roped in Singapore-based firms to build the city.But in 2019, Mr Naidu's Telugu Desam Party (TDP) lost the election and YS Jagan Mohan Reddy's YSRCP came to power. Mr Reddy stalled all the projects and reduced the budget of the new capital, leading to Singapore firms' exit from the project. The YSRCP chief instead planned three capital cities - an issue that ran into legal trouble and landed on Supreme Court's door.

**Revival of the project**

Mr Naidu won the state election this year and on the eve of his swearing-in as Andhra Pradesh chief minister in June, he confirmed that Amaravathi will be the state capital.Mr Naidu also said that Visakhapatnam will be developed as the economic capital and an advanced special city.Earlier this month, Mr Naidu released a White Paper on 'Amaravathi - The people's capital' and asserted that he will rebuild the capital city in the quickest possible time by removing the hurdles in its path.Andhra Pradesh has also sought Centre's cooperation to rebuild Amaravathi. The central government had provided capital gains exemption for all sales of land and released Rs 1,500 crore of the approved Rs 2,500 crore for Andhra Pradesh's capital.There is hope that the project will be completed soon. But till that happens, Andhra Pradesh is technically without a capital of its own.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# బాలయ్య, విశ్వక్ బాటలో బెల్లంకొండ?



యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బాలీవుడ్ ప్లాన్స్ బెడిసికొట్టడంతో ఇప్పుడు పూర్తిగా టాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా పలు ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టారు. ముందుగా 'టైసన్ నాయుడు' అనే సినిమాని సెట్స్ మీదకు తీసుకొచ్చారు. ఇదొక మాస్ యాక్షన్ ఎంటర్టైనర్. 'భీమ్లా నాయక్' ఫేమ్ సాగర్ కె. చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఇది షూటింగ్ దశలో ఉండగానే ఇటీవలే తన తదుపరి చిత్రాన్ని ప్రారంభించాడు. 'చావు కబురు చల్లగా' ఫేమ్ కౌశిక్ పెగళ్ళపాటి 'BSS 11' సినిమాకి దర్శకుడు. అయితే ఇప్పుడు శ్రీనివాస్ మరో ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా టాక్ వినిపిస్తోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన 12వ సినిమాతో లుధీర్ అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నారని తెలుస్తోంది. స్క్రిప్ట్ నచ్చడంతో గత రెండేళ్లుగా టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్న యంగ్ హీరో.. ఈ ఏడాదే ఈ సినిమాని పట్టాలెక్కించాలని భావిస్తున్నారట. ఇది బెల్లంకొండ శ్రీనివాస్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ తెరకెక్కే సినిమా కానుంది. చందు మహేష్, సాయి శశాంక్ దీనికి నిర్మాతలు. ఈ చిత్రానికి "హైందవ" అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారట. సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ మూవీలో శ్రీనివాస్ ఒక అఘోరా పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. సాయి శ్రీనివాస్ హీరోగా నిలదొక్కుకోడానికి వేటికవే ప్రత్యేకమైన జోనర్స్ లో సినిమాలు చేస్తున్నారని అర్థమవుతోంది. 'టైసన్ నాయుడు'లో పోలీసాఫీసర్ గా, మునుపెన్నడూ చూడని యాక్షన్ ప్యాక్ రోల్ లో కనిపించబోతున్నారు. అలానే షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో కౌశిక్ తో చేస్తున్న సినిమా ఒక హారర్ మిస్టరీ. ఇందులో అతని క్యారక్టర్ కొత్తగా ఉండబోతోంది. ఈ క్రమంలో '%దీూ% 12' చిత్రంలో అఘోరా పాత్రలో నటించే సాహసం చేస్తున్నట్లుగా టాక్ వినిపిస్తోంది. ఇంతకముందు 'అఖండ' సినిమాలో నందమూరి బాలకృష్ణ అఘోరా గెటప్ లో కనిపించి అందరినీ ఆశ్చర్య పరిచారు. త్వరలో 'అఖండ 2' తో మరోసారి అఘోరాగా తిరిగి రాబోతున్నారు. అలానే యువ హీరో విశ్వక్ సేన్ సైతం 'గామి' మూవీలో అఘోర పాత్ర పోషించి ఆకట్టుకున్నారు. ఇలా మన హీరోలు అలాంటి వైవిధ్యమైన పాత్రల్లో నటించిన సినిమాలు ఆడియన్స్ ను ఆకట్టుకోవడమే కాదు, బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. మరి ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కూడా అఘోరా క్యారక్టర్ తో అలరిస్తారేమో చూడాలి. టాలీవుడ్ ప్రొడ్యూసర్ బెల్లంకొండ సురేష్ కొడుకుగా, 'అల్లుడు శీను' సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు సాయి శ్రీనివాస్. కెరీర్ ప్రారంభం నుంచీ మాస్ మసాలా సినిమాలతో ఆడియన్స్ కి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నాడు. అయితే చివరగా ఆయన్నుంచి వచ్చిన 'అల్లుడు అదుర్స్' చిత్రం నిరాశ పరిచింది. ఇదే క్రమంలో హిందీలో చేసిన 'ఛత్రపతి' రీమేక్ డిజాస్టర్ గా మారింది. దీంతో కాస్త గ్యాప్ తీసుకొని ఇప్పుడు మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ తో వస్తున్నారు. యువ హీరో ఈ మూడు సినిమాలను ఒకేసారి షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని టాక్.

# 'భారతీయుడు-2' మూవీ రివ్యూ

**నటీనటులు: కమల్ హాసన్- సిద్దార్థ్- రకుల్ ప్రీత్- ఎస్.జె.సూర్య-బాబీ సింహా- ప్రియ భవానీ శంకర్- సముద్రఖని- కాళిదాస్ జయరాం- వివేక్- నెడుముడి వేణు తదితరులు**

**సంగీతం: అనిరుధ్ రవిచందర్**

**ఛాయాగ్రహణం: రవివర్మన్**

**మాటలు: హనుమాన్ చౌదరి**

**నిర్మాత: సుభాస్కరన్**

**కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: శంకర్**




28 ఏళ్ల కిందట ఇండియన్ స్క్రీన్ మీద శంకర్ ఆవిష్కరించిన అద్భుతం.. భారతీయుడు. పేరుకు తమిళ చిత్రమే కానీ.. దేశవ్యాప్తంగా ఆ సినిమా సంచలన విజయం సాధించింది. తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అయింది. ఇన్నేళ్ల తర్వాత అందులో కథానాయకుడిగా నటించిన కమల్ హాసన్ తోనే ఆ చిత్ర దర్శకుడు శంకర్ సీక్వెల్ రూపొందించాడు. ఈ రోజే మంచి అంచనాల మధ్య 'భారతీయుడు-2' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి 'భారతీయుడు' లాగే ఈ సినిమా కూడా ప్రేక్షకులను మెప్పించేలా ఉందా? తెలుసుకుందాం పదండి.

**కథ:** అరవింద్ (సిద్దార్థ్) తన మిత్ర బృందంతో కలిసి బార్కింగ్ డాగ్స్ అనే యూట్యూబ్ ఛానెల్ నడుపుతూ.. సమాజంలో జరిగే అన్యాయాలను వెలుగులోకి తెస్తుంటాడు. కానీ అక్రమార్కుల ఆట కట్టించాలని అతను చేసే ప్రయత్నం వల్ల పెద్దగా ఫలితం ఉండదు. ఒకప్పుడు అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సేనాపతి (కమల్ హాసన్) తిరిగొస్తేనే దేశం మళ్లీ గాడిన పడుతుందని అతను భావిస్తాడు. అందుకోసం 'కమ్ బ్యాక్ ఇండియన్' పేరుతో ఒక సోషల్ మీడియా ఉద్యమాన్ని మొదలుపెడతాడు. తన ప్రయత్నం ఫలించి చైనీస్ తైపీలో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కేంద్రంలో ఉన్న సేనాపతి ఇండియాకు తిరిగి రావడానికి నిర్ణయించుకుంటాడు. మరి దేశంలో అడుగుపెట్టిన సేనాపతి.. ఇక్కడ ఎదురైన పరిస్థితులు చూసి ఎలా స్పందించాడు.. ఆయన రాకతో వచ్చిన మార్పులేంటి.. ఆయనకు ఎదురైన సవాళ్లేంటి.. వాటిని సేనాపతి ఎలా ఛేదించాడు.. ఈ ప్రశ్నలకు సమాధానాలు తెర మీదే చూసి తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:** 'భారతీయుడు-2 ప్రి క్లైమాక్సులో ఒక సన్నివేశం.. వందేళ్లు వయసు పైబడ్డ సేనాపతిని వందల మంది పోలీసులు పెద్ద పెద్ద గన్నులు పట్టుకుని చుట్టుముడితే.. ఆయన చాలా సింపుల్ గా తప్పించేసుకుంటారు. ఆ తర్వాత వెనుక పదుల సంఖ్యలో వాహనాల్లో పోలీసులు తనను వెంటాడుతుంటే.. సింపుల్ గా స్కేటింగ్ స్కూటరేసుకుని ఎవ్వరికీ చిక్కకుండా దూసుకెళ్లిపోతాడు. సినిమాలన్నాక లాజిక్కులు ఉండవని ఎంత సర్దిచెప్పుకుందామనుకున్నా.. ఆ సీన్లు మింగుడు పడవు. 'రోబో' లాంటి సినిమాల్లో అద్భుతమైన ఛేజింగ్ సీన్లు తీసిన శంకరేనా ఈ సీన్లు కూడా తీశాడు అని ఆశ్చర్యపోతుండగా.. భారతీయుడిని చుట్టుముట్టిన వందలమంది జనం.. ఆయన మీదికి రాళ్లేస్తారు.. కర్రలు విసురుతారు.. చీపుర్లతో కూడా ఆయన్ని కొట్టే ప్రయత్నం చేస్తారు.. అందుకు దారితీసిన కారణాలేంటన్నది పక్కన పెడితే.. ఈ సీన్ చూశాక సేనాపతి పాత్రను అమితంగా ప్రేమించి గుండెల్లో దానికి గుడి కట్టిన ఏ ప్రేక్షకుడికైనా మనసు చివుక్కుమనక మానదు. ఎలాంటి భారతీయుడికి ఎలాంటి గతి పట్టించావు శంకరా అని దర్శకుడిని తిట్టుకోని ప్రేక్షకుడు ఉండడంటే అతిశయోక్తి కాదు. పాత క్లాసిక్ సినిమాలను రీమేక్ చేయడం.. లేదా వాటికి సీక్వెల్స్ తీయడం ద్వారా ఈ తరం దర్శకులు-నటులు వాటిని నాశనం చూశాం కానీ.. శంకర్ లాంటి మేటి దర్శకుడు-కమల్ లాంటి లెజెండరీ నటుడు కలిసి నిర్మించిన 'భారతీయుడు' అనే సుందర సౌధాన్ని సీక్వెల్ పేరుతో కూల్చేయడానికి చూడడం విచారకరం.

'భారతీయుడు' అంటే ఒక గొప్ప కథను వెండి తెర మీద ఆవిష్కరించిన అద్భుత చిత్రం. చూస్తున్నది కల్పిత పాత్రే అయినా అది మన మధ్య తిరుగుతున్నట్లు ఫీలయ్యి.. నిజంగా ఇలాంటి వ్యక్తి మధ్య ఉంటే ఎంత బాగుంటుందో అని ప్రేక్షకులు ఫీలయ్యేలా చేసిన పాత్ర సేనాపతిది. అందులో సెంటిమెంట్ చూస్తే కళ్లు తడి అవుతాయి. యాక్షన్ సన్నివేశాలకు రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఎమోషన్.. రొమాన్స్.. కామెడీ.. అందులో లేనిది ఏమిటి? ఇక పాటలు-నేపథ్య సంగీతం గురించి చెప్పేదేముంది? నటులు.. టెక్నీషియన్లు.. ప్రతి ఒక్కరూ నూటికి రెండొందల శాతం ప్రతిభను చాటిన సినిమా చిత్రమది. అలాంటి సినిమాకు సీక్వెల్ అంటే ఆ స్థాయిలో కాకపోయినా.. అందులో సగమైనా 'కంటెంట్' ఆశిస్తాం కదా? కానీ పావు వంతు కూడా 'భారతీయుడు' తాలూకు అనుభూతిని ఇవ్వని సినిమా 'భారతీయుడు-2'. సినిమాకు శంకర్ 'జీరో టాలరెన్స్' అని క్యాప్షన్ పెట్టాడు కానీ.. నిజానికి 'జీరో ఎమోషనల్ కనెక్ట్' అని పెట్టాల్సిన స్థాయిలో ప్రేక్షకులకు ఏమాత్రం కనెక్ట్ కాని విధంగా కథాకథనాలను తయారు చేసి పెట్టాడు శంకర్. 'రోబో' తర్వాత శంకర్ సినిమాల్లో పదును తగ్గుతూ వస్తోందని తెలుసు. కానీ ఐ.. 2.0 సినిమాల్లో కూడా అక్కడక్కడా శంకర్ మార్కు కనిపిస్తుంది. కానీ మూడు గంటల సినిమాలో శంకర్ మెరుపులేవీ లేకుండా అత్యంత సాధారణంగా సాగిపోయిన సినిమా.. భారతీయుడు-2. మూడు దశాబ్దాల శంకర్ కెరీర్లో అట్టడుగున నిలిచే చిత్రం ఇది అనడానికి లేశమాత్రమైనా సంకోచించాల్సిన అవసరమే లేదు.

'భారతీయుడు' సీక్వెల్ ను నిజానికి ఒక్క సినిమాగానే తీయాలనుకున్నాడు శంకర్. కానీ మధ్యలో అది రెండు భాగాలుగా మారింది. శంకర్ సినిమాలంటే ఆటోమేటిగ్గా బడ్జెట్లు పెరగడం కామన్. పైగా 'భారతీయుడు-2' సెట్లో జరిగిన ప్రమాదం.. కొవిడ్ పుణ్యమా అని రెండేళ్లకు పైగా ఆగి బడ్జెట్ తడిసి మోపెడైంది. ఆ స్థితిలో ఒక్క సినిమాగా తీస్తే ఆర్థికంగా గిట్టుబాటు కాదని రెండు భాగాలుగా చేయాలనుకున్నారేమో కానీ.. 'ఇండియన్-2' చూస్తుంటే మాత్రం ఈ కథను బలవంతంగా సాగదీసిన సంగతి స్పష్టంగా తెలిసిపోతుంది. 'భారతీయుడు'లో మాదిరే ఇందులోనూ సేనాపతి అక్రమార్కులను ఒక్కొక్కరిగా చంపుతూ వెళ్తాడు. అలా చంపే సన్నివేశం ఒక్కోటి పావు గంట పాటు నడుస్తుందంటే.. అవెంత సాగతీతగా అనిపిస్తాయో అంచనా వేసుకోవచ్చు. కమల్ ఏదో వేషం వేసుకుని ఎంట్రీ ఇవ్వడం.. చావబోయే వ్యక్తి పాపాలన్నింటినీ తీరికగా ఏకరవు పెట్టడం.. తాపీగా చంపి అక్కడ్నుంచి సునాయాసంగా తప్పించుకుని వెళ్లిపోవడం.. ఇదీ వరస. సినిమా మొత్తంలో సేనాపతి చేసేది ఇంకేమీ ఉండదు కూడా. 'భారతీయుడు' సినిమాలో ప్రేక్షకుడిలో ఒక ఉద్వేగాన్ని, ఉత్సాహాన్ని తీసుకొచ్చే ఈ పాత్ర.. సీక్వెల్లో మాత్రం మినిమం ఎమోషనల్ కనెక్ట్ లేకుండా జస్ట్ హత్యలు చేసే ఒక కిల్లర్ తరహాలో కనిపించడమే విడ్డూరం. ప్రధాన పాత్రతో ప్రేక్షకులకు భావోద్వేగ బంధం ఏర్పడకుండా ఇక సినిమాను ప్రేక్షకుడు ఏం ఆస్వాదిస్తాడు?

భారతీయుడు అక్రమార్కుల పని పట్టి వెళ్లిపోయి ఎన్నో ఏళ్లు గడిచాక.. వర్తమానంలో పరిస్థితులు ఇంకా దుర్భరంగా ఉన్నట్లు చూపిస్తూ.. ఆయన మళ్లీ రావాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ 'భారతీయుడు-2' మొదలవుతుంది. ఇక్కడి వరకు సినిమా బాగానే అనిపిస్తుంది. భారతీయుడి పునరాగమనానికి తగ్గ ప్లాట్ సిద్ధమైనట్లే కనిపిస్తుంది. ఇక సేనాపతి ఎంట్రీతో సినిమా వేరే లెవెల్ కు వెళ్తుందని అనుకుంటే.. ఆయన ఎంట్రీ సీనే తుస్సుమనిపించేస్తుంది. భారతీయుడికి ఏమాత్రం సూట్ కాని చైనీస్ కుంఫూ మాస్టర్ తరహా ఆహార్యంతో కమల్ ఎంట్రీతోనే ప్రేక్షకులు జావగారిపోతారు. ఇంట్రో సీన్ మిస్ ఫైర్ అయినా.. తర్వాత భారతీయుడు ఇండియాలోకి అడుగు పెట్టి తన ఒరిజినల్ అవతారంలోకి మారాక వ్యవహారం మారుతుందిలే అనుకుంటే.. ఆ తర్వాత సన్నివేశాలు మరింత చప్పగా సాగుతాయి. ఓవైపు సేనాపతి హత్యలు చేసే సన్నివేశాలు విసుగు పుట్టిస్తుంటే.. ఇంకోవైపు సిద్ధు అండ్ గ్యాంగ్ తమ ఇంట్లో వ్యక్తుల మీదే నిఘా పెట్టి అవినీతి అధికారులకు పట్టించే సన్నివేశాలు ప్రేక్షకుల సహనానికి మరింతగా పరీక్ష పెడతాయి. మనం చూస్తున్నది సినిమానా.. సీరియలా అని అనుమానం కలిగే స్థాయిలో 'భారతీయుడు-2' ద్వితీయార్ధం విపరీతమైన సాగతీతతో సాగుతుంది. ప్రి క్లైమాక్సుకు వచ్చేసరికి ప్రేక్షకుల ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లిపోతుంది. భారతీయుడి మీద జనం తిరుగుబాటు చేసే సన్నివేశాలు చూస్తే.. శంకర్ అసలీ సినిమాతో ఏం చెప్పదలుచుకున్నాడా అని సందేహం కలుగుతుంది. ముగింపు సన్నివేశాల్లోనూ ప్రేక్షకులు ఆశించే మెరుపులు ఏమీ లేవు. ఈ కథను మధ్యలో ఆపి పార్ట్-3లో ఏదో ఎగ్జైటింగ్ గా ఉందన్నట్లుగా ఒక ట్రైలర్ వదిలాడు శంకర్. కానీ 'భారతీయుడు-2'ను భరించాక.. 'భారతీయుడు-3' కోసం థియేటర్లకు వెళ్లే సాహసం ప్రేక్షకులు చేస్తారా అన్నదే సందేహం.

**నటీనటులు:** 'భారతీయుడు'లో సేనాపతి పాత్రలో ముఖాన్ని ప్రోస్థెటిక్ మేకప్ కప్పేసినా కమల్ హాసన్ హావభావాలు పలికించగలిగాడు. తన బాడీ లాంగ్వేజ్ తోనే ఆ పాత్రకు ఒక ప్రత్యేకత తీసుకొచ్చాడు. ఆ పాత్రతో ప్రేక్షకులకు ఏర్పడ్డ ఎమోషనల్ కనెక్ట్ కూడా దాన్ని ఓన్ చేసుకోవడానికి ఉపయోగపడింది. మరోవైపు తండ్రీ కొడుకులుగా నటించడం ద్వారా నటన పరంగా ఎంతో వైవిధ్యం కూడా చూపించగలిగాడు కమల్. కానీ 'భారతీయుడు-2'లో ఇవన్నీ మిస్సయ్యాయి. ఈసారి సేనాపతి పాత్రకు చాలా చోట్ల మేకప్పే సరిగా కుదరలేదు. కొన్ని సన్నివేశాల్లో ఆ పాత్ర స్క్రీన్ మీది నుంచి వెళ్లిపోతే బాగుంటుందనిపిస్తుంది. కమల్ కష్టాన్ని తక్కువ చేయడం కాదు.. ఆయన బాగా నటించలేదనీ కాదు.. మేకప్ కుదరకపోవడం.. పాత్రలో డెప్త్ లేకపోవడం వల్ల ఈసారి సేనాపతిగా ఆయన మెప్పించలేకపోయాడన్నది కఠిన వాస్తవం. సిద్ధార్థ్ అరవింద్ పాత్రలో బాగానే చేశాడు. అతడికి జోడీగా నటించిన రకుల్ ప్రీత్ పాత్ర నామమాత్రం. తన స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంది. సిద్ధు స్నేహితులుగా ప్రియ భవానీ శంకర్.. జగన్.. మరో నటుడు బాగానే చేశారు. విలన్ పాత్రలో ఎస్.జె.సూర్యకు పార్ట్-2లో చెప్పుకోదగ్గ రోల్ లేదు. అతను పార్ట్-3లో హైలైట్ అవుతాడని ముందే చెప్పిన సంగతి తెలిసిందే. సీబీఐ అధికారి పాత్రలో బాబీ సింహా పర్వాలేదు. సముద్రఖని బాగా చేశాడు. ఈ సినిమా మేకింగ్ దశలో ఉండగానే చనిపోయిన వివేక్.. నెడుముడి వేణు.. మనోబాల.. ప్రత్యేకతేమీ కనిపించలేదు సినిమాలో.

**సాంకేతిక వర్గం:** యువ సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ పూర్తిగా నిరాశపరిచిన చిత్రాల్లో 'ఇండియన్-2' ముందు వరుసలో ఉంటుంది. పిండికొద్దీ రొట్టె అన్నట్లు.. సినిమా ఔట్ పుట్ చూశాకే ఈ పాటలు ఇచ్చాడా అని సందేహం కలిగేలా ఉన్నాయి పాటలు. నేపథ్య సంగీతం బాగా చేయడానికి సన్నివేశాలు ఉత్సాహాన్నిచ్చి ఉండకపోవచ్చేమో కానీ.. పాటలు కూడా తన శైలికి విరుద్ధంగా ఇంత డల్లుగా ఎలా ఇచ్చాడన్నది అర్థం కాని విషయం. అసలే నీరసంగా.. సాగతీతగా సాగే సన్నివేశాలను తన బీజీఎంతోనూ లేపలేకపోయాడు అనిరుధ్. రవివర్మన్ ఛాయాగ్రహణం మాత్రం చాలా బాగుంది. ప్రొడక్షన్ వాల్యూస్ ఒక రేంజిలో ఉన్నాయి. ప్రతి సన్నివేశంలో భారీతనం కనిపిస్తుంది. కానీ ఆ భారీతనం వల్ల సినిమాకు పెద్దగా ప్రయోజనం లేకపోయింది. హనుమాన్ చౌదరి డైలాగ్స్ పర్వాలేదు. దర్శకుడు శంకర్ గురించి ఏం చెప్పాలి? ఒకసారి 'భారతీయుడు'ను గుర్తు చేసుకుని చూస్తే.. కథ దగ్గర్నుంచి ప్రతి విషయంలోనూ నాటి తన ప్రమాణాలకు ఆయన ఎంత దిగువన ఉన్నాడో అర్థమవుతుంది. కథతో.. ప్రధాన పాత్రతో ప్రేక్షకులకు బలమైన బంధం వేసే మాస్టర్ స్టోరీ టెల్లర్ గా పేరున్న శంకర్.. ఈసారి ఎంతమ్మాత్రం ఆ మ్యాజిక్ చేయలేకపోయాడు. శంకర్ కెరీర్లో ఇంతకుముందు ఫెయిల్యూర్లు ఉండొచ్చు కానీ.. ఆయన ఇంత సాగతీతగా.. ప్రేక్షకులు పూర్తిగా డిస్కనెక్ట్ అయిపోయేలా ఏ సినిమాను డీల్ చేసింది లేదు. ఎప్పుడూ శంకర్ సినిమాల్లో కనిపించే 'షార్ప్ నెస్' ఈ సినిమాలో ఎంతమాత్రం లేకపోయింది.

# మీ ముగ్గురూ భారత క్రికెట్‌లో సరికొత్త ప్రమాణాలు నిర్దేశించారు: లక్ష్మణ్



భారత క్రికెట్‌లో యువతకు సరికొత్త ప్రమాణాలను నిర్దేశించిన ఘనత మీదే అని విరాట్, రోహిత్, జడేజాను ఎన్‌సీఏ ఛైర్మన్ లక్ష్మణ్ కొనియాడారు. టీ20 ప్రపంచకప్ విజయం అనంతరం ఆ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ ముగ్గురు స్టార్లకు ఆయన ప్రత్యేక సందేశం ఇచ్చారు. "ముగ్గురు దిగ్గజ క్రీడాకారులకు నా సందేశం ఇదే.. విరాట్, రోహిత్, జడేజా అత్యంత ప్రతిభావంతులు. భారత క్రికెట్‌కు వీరు చాలా ఇచ్చారు. రిటైర్మెంట్ సందర్భంగా వీరికి శుభాకాంక్షలు. ఈ ముగ్గురు యువతరానికి అద్భుతమైన ప్రమాణాలను నిర్దేశించారు. వీరు ఎంతో ఉత్సుకతతో సగర్వంగా ఆడిన తీరు భావితరాలకు ఓ ఉదాహరణ. వారు పొట్టిఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినా.. వారు మిగిలిన వాటికోసం తమ సన్నద్ధతను ఎప్పటిలానే కొనసాగిస్తారని ఆశిస్తున్నా" అని లక్ష్మణ్ పేర్కొన్నాడు. ఈ వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఆయన టీమ్ ఇండియా జింబాబ్వే పర్యటనకు కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. రేపు నాలుగో మ్యాచ్ జరగనుంది.

**రాహుల్.. నీకు ఈ విజయం చాలా ప్రత్యేకం**

ఇదే వీడియోలో లక్ష్మణ్ మాట్లాడుతూ "రాహుల్, నేను సుదీర్ఘకాలం క్రికెట్ ఆడాము. చాలా ఏళ్లుగా నాకు తెలుసు. పొట్టికప్ ఫైనల్స్‌లో చివరి బంతి వేసిన తర్వాత, జట్టు సభ్యులతో మాట్లాడుతున్నప్పుడు అతడి భావోద్వేగాలను తొలిసారి చూశాను. విరాట్, రోహిత్ కప్పును రాహుల్ చేతికి కప్పు అందిచడం చాలా గొప్ప విషయం. కప్పు పైకెత్తి రాహుల్ చేసుకొన్న సంబరాలు జట్టులో ప్రతిఒక్కరికీ ఆ విజయం ఎంత ప్రత్యేకమో చెబుతున్నాయి. ప్రతిఒక్కరూ భావోద్వేగానికి గురయ్యారు. అది కేవలం 11 మంది ఆటగాళ్లకే సంబంధించిన భావోద్వేగాలు కావు. సపోర్టింగ్ సిబ్బంది, కోచింగ్ స్టాఫ్ కూడా ఎమోషనయ్యారు. హార్దిక్ ఆనందభాష్పాలు, రోహిత్ మైదానంలోనే పడుకోవడం వంటివి మన కంటికి కనిపిస్తున్నాయి" అని గుర్తు చేశాడు. టీమ్ ఇండియా పొట్టి ప్రపంచకప్‌తో భారత్ చేరుకొన్నాక ముంబయిలో భారీఎత్తున సంబరాలు జరిగాయి. జట్టు ప్రయాణించిన మెరైన్ డ్రైవ్ మార్గం మొత్తం జనసంద్రంగా మారిపోయింది. బీసీసీఐ భారత్ బృందానికి రూ.125 కోట్లు నజరాన ప్రకటించింది.

# ద్రవిడ్ కాదట.. కేకేఆర్ కొత్త మెంటార్‌గా అతడేనా?



భారత జట్టు నూతన హెడ్ కోచ్‌గా ద్రవిడ్ స్థానంలో మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్‌ను బీసీసీఐ నియమించింది. అయితే, ఈ నియామకంతో ఐపీఎల్‌లో కోల్‌కతా ఫ్రాంఛైజీ తన మెంటార్‌ను కోల్పోయింది. అటు ఈ జట్టు అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ కూడా టీమ్‌ఇండియా కోచింగ్ స్టాఫ్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. దీంతో 2025 సీజన్‌కు కేకేఆర్ తమ కోచింగ్ సిబ్బందిని పునరుద్ధరించే పనిలో పడింది. ఈ ఫ్రాంఛైజీ కొత్త మెంటార్‌గా ద్రవిడ్‌ను తీసుకునే అవకాశాలున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే అనూహ్యంగా మరో పేరు తెరపైకి వచ్చింది. దక్షిణాఫ్రికా లెజెండ్ జాక్వెస్ కల్లిస్ ను కోల్‌కతా సంప్రదించినట్లు సమాచారం. కల్లిస్ గతంలో ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. గంభీర్ కెప్టెన్సీలో 2012, 2014 సీజన్లకు కోల్‌కతా తరఫున ఆడాడు. 2015లో కేకేఆర్ బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా ఉన్నాడు. ఆ మరుసటి ఏడాది నుంచి 2019 వరకు నాలుగు సీజన్లకు ఫ్రాంఛైజీ హెడ్‌కోచ్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత ఈ బాధ్యతల నుంచి దిగిపోయి దక్షిణాఫ్రికా జట్టుకు బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా చేరాడు. 2024 ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు కేకేఆర్ మెంటార్‌గా గంభీర్ నియమితులైన సంగతి తెలిసిందే. ఆ ఫ్రాంఛైజీ సహ యజమాని షారుక్‌ఖాన్ అతడికి 10 సంవత్సరాల అగ్రిమెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గంభీర్ మార్గదర్శకత్వంలో ఈ ఏడాది సీజన్‌లో కేకేఆర్ ట్రోఫీ అందుకుంది. అయితే, ఇప్పుడు అతడు టీమ్‌ఇండియా హెడ్‌కోచ్‌గా వెళ్లడంతో ఆ స్థానంలో కల్లిస్‌ను తీసుకురావాలని కోల్‌కతా భావిస్తున్నట్లు సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com